RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

హైదరాబాద్ 18 మార్చ్ 2026 బుధవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:243

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

# "డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమేనా?"

## రాష్ట్ర అభివృద్ధి దిశను చూపిన గవర్నర్ ప్రసంగం
## గవర్నర్ ప్రసంగం విపక్షాల వైఖరి ప్రజాస్వామ్యానికి విరుద్ధం
## మండలిలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** సీఎం రేవంత్ రెడ్డిని డ్రగ్స్ టెస్ట్ కి తీసుకొస్తా? కెసిఆర్ ని డ్రగ్స్ టెస్ట్ కి తీసుకురండి

మేము బి-ఫారం ఇచ్చిన ప్రతి అభ్యర్థిని డ్రగ్స్ టెస్ట్‌కు హాజరుపరచడానికి సిద్ధంగా ఉన్నాం. మీరు కూడా బి-ఫారం ఇచ్చిన వారందరిని టెస్ట్‌కు తీసుకురాగలరా?

పదేళ్ల పాలనలో గంజాయి, డ్రగ్స్ విస్తృతి పెరిగి యువత మత్తుకు బానిస అయ్యే పరిస్థితి ఏర్పడింది.

బ్రీత్ అనలైజర్ పరీక్షలు పెట్టాలని డిమాండ్ చేసిన వారు, డ్రగ్ అనాలసిస్‌కు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు?

డ్రగ్స్ అంశం ఎక్కడ ప్రస్తావనకు వచ్చినా, మీ పేరే ఎందుకు ముందుకు వస్తుంది?

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనకు అద్దం పట్టేలా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగం సాగింది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల దిశను స్పష్టంగా ఆ ప్రసంగం ప్రతిబింబించింది.

ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్ వివరంగా వివరించారు.

ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గవర్నర్ ప్రస్తావించడాన్ని ప్రతిపక్ష సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రణాళికలు గవర్నర్ ప్రసంగంలో స్పష్టంగా ఉన్నాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తోంది. అన్ని వర్గాల అభ్యున్నతిని ఆకాంక్షిస్తు మా ప్రయాణం కొనసాగుతోంది.

ఇందిరమ్మ రాజ్యం లో సకల జనులు సంతోషంగా ఉన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారు. వారి భవిష్యత్తుకు మరింత పునాదులు వేయడానికి మా ముఖ్యమంత్రి నిరంతరం తాపత్రయం పడుతున్నారు. నిత్యం 18 గంటలు పనిచేస్తు అప్పుల తెలంగాణ ను ముందుకు తీసుకెళ్తున్నారు

16 వేల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను సోనియమ్మ ఇస్తే గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేసి మా చేతికి ఇచ్చింది. అయినా మా ముఖ్యమంత్రి , మంత్రి వర్గం గుండె ధైర్యంతో ముందుకు సాగుతున్నారు. సర్వశక్తులు కూడగట్టుకుని ఒక్కొకో ఇటుక పేరుస్తు రైజింగ్ తెలంగాణ వైపు అడుగులు వేయిస్తున్నారు.

తెలంగాణను దేశంలో నెంబర్ వన్ గా చేయడానికి మా ముఖ్యమంత్రి నడుం బిగించారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి ఆయన అడుగులు వేయిస్తున్నారు. మా పోటీ చెన్నై, బెంగళూరు, ముంబయి కాదు టోక్యో, సింగపూర్ , నూయార్క్ తో అని చెప్పి మరి ఆ వైపు గా పరుగులు తీయిస్తున్నారు.

గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహించి తెలంగాణ పేరును విశ్వవ్యాప్తంగా చేశాం. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక రంగంలోని ప్రముఖులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి పెట్టుబడులను ఆకర్షించాం.. ఏకంగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిం ప్రభుత్వం కొత్త చరిత్రను సృష్టించింది

ఇటీవల బయో ఏషియా 2026 అంతర్జాయతీ సదస్సు నిర్వహించి మరో 1700 కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చాం

ఫాం హౌస్ లో పట్టుబడింది మీ నాయకులు కాదా?

డ్రగ్స్ టెస్ట్ కి రేవంత్ సిద్ధం

కెసిఆర్ కూడా డ్రగ్స్ టెస్ట్ కి రావాలి

ప్రజా ప్రతిందులందరూ డ్రగ్స్ టెస్ట్ కి రావాలి

చట్టం అందరికీ సమానమే

ఇందులో ఎంత పెద్ద వాళ్లు ఉన్నా వదిలే ప్రసక్తే లేదు




# రోహిత్ రెడ్డి వ్యవహారం పై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం

**వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశం**
**గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు తప్పదని హెచ్చరిక**

హైదరాబాద్ మార్చ్ 17 పైలట్ రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. షోకాజు నోటీసుకు గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు వేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన ఒక సమావేశంలో హాజరైన సమయంలో, అక్కడ మాదక ద్రవ్యాలు వినిగియోంచారని వివిధ మీడియా నివేదికలు, ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి వచ్చిందని షోకాజ్ నోటీసుల్లో తెలిపారు. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి, ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళనలు కలిగించాయని పేథ?న్నారు..బీఆర్ఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగిందని నోటీసుల్లో పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్త పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సంఘటనలో పైలర్ రోహిత్ రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చిపెట్టాయని అన్నారు. అలాగే పార్టీ ప్రతితష్ట, విశ్వసనీయతకు భంగం కలిగించే అవకాశాలు కల్పించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశం మేరకు ఈ నోటీసులు అందిన తేదీ నుంచి 7 రోజుల్లోపు మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై జవాబును స్పష్టంగా వివరిస్తూ




సమగ్రంగా లిఖితపూర్వక వివరణ సమర్పించాల్సిందిగా నోటీసులు ద్వారా ఆదేశిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండాల్సిందిగా ఆదేశించారు. గడువు తేదీలోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే మీపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు

# బిఆర్ఎస్ పాలనలో మహిళల అభ్యున్నతిని గాలికి వదిలేశారు : భట్టి



హైదరాబాద్ మార్చ్ 17 రాష్ట్రంలోని మహిళలను మహాలక్ష్మల్లా గౌరవిస్తామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చట్లేదని ఆరోపించడం సరికాదని అన్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపే ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ జరిగిన సందర్భంగా భట్టి మాట్లాడారు. నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, పేదల ఇళ్లకు రూ.5 లక్షల చొప్పున అందిస్తున్నామని తెలియజేశారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందనేది లెక్కలతో చెబుతామని, గతంలో పెండింగ్ పెట్టిన వడ్డీ లేని రుణాలను తాము క్లియర్ చేస్తున్నామని అన్నారు. ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాల లక్ష్యాన్ని పూర్తి చేస్తామని, బిఆర్ఎస్ వాళ్లు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వడ్డీలేని రుణాలు ఇచ్చి తీరుతామని భట్టి పేర్కొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్కు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్ టీపీసీసీ ఛీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మందలించారు. కేసీఆర్కు డ్రగ్స్ టెస్ట్ చేయాలి అంటూ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేసారు. సభలో లేని వ్యక్తుల పేర్లు తీసుకుంటూ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు చేసారు. సభలో లేని వ్యక్తుల పేర్లు తీసుకోవద్దు, ఉచ్చరించవద్దు.. సభను హుందాగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకుందామని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. దాంతో మహేష్ కుమార్ గౌడ్ సభలో లేని వ్యక్తుల పేర్లు తీసుకున్నందుకు, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఎంపీలతో ఏ.పీ. జితేందర్ రెడ్డి ప్రత్యేక సమావేశం

## ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా నిధులు రాబట్టాలని సూచన.






ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి అందుబాటులో ఉన్న ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపీలు కేంద్రం నుంచి నిధులు రాబట్టేలా కృషి చేయాలని సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరపున అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్ నూతనంగా సెక్రెటరీ కోఆర్డినేషన్ హోదాలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సాయంత్రం ఈ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగింది. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై ప్రత్యేక చర్చ జరిగింది. ముఖ్యంగా విభజన హామీల అమలు, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఏ.పీ. జితేందర్ రెడ్డి.. ఎంపీలకు వివరించారు. అలాగే ఎంపీల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి నుంచి సలహాలు స్వీకరించారు. వీలైనంత వరకు తెలంగాణ ప్రజలకు మేలు జరిగేలా ఎంపీలు కృషి చేయాలని సూచించారు.

కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర కీలక అంశాలపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వీలైనంత త్వరగా పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యేలా ఎంపీలు కృషి చేయాలని ఏ.పీ. జితేందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, రెసిడెంట్ కమిషనర్ డా.శశాంక్ గోయల్, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, తెలంగాణ భవన్ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చేసిన డిక్లరేషన్లకు ప్రజల దృష్టిలో జీరో వాల్యూ.



420 ఎగనామాలు..
మూడున్నర కోట్ల మందికి పంగనామాలు!
గవర్నర్ ప్రసంగం అంటే ఎంతో ప్రాధాన్యత ఉంటుంది.
గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ ప్రసంగం

వార్తా 3 లో

ప్రజాబలం

18 మార్చ్ 2026 బుధవారం

# చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు 8 మంది కాంగ్రెస్ లోక్ సభ సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేత



న్యూఢీల్లీ :లోక్ సభ స్పీకర్ సస్పెన్షన్ ఎత్తివేసిన తర్వాత గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు

సభలోకి ప్లకార్డులు తేవద్దు,వెల్ లోకి రావద్దని స్పీకర్ చెప్పారు

సభను డిస్ట్రబ్ చేయాలని మేము అనుకోవడం లేదు

ఎన్నో ఆశలతో మమ్మల్ని ప్రజలు పార్లమెంట్ కు పంపించారు

లోక్ సభ స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

ఎల్పీజీ,అమెరికా టారిఫ్స్ పై సభలో చర్చ చేపట్టాలి

సభలో ప్రజా సమస్యలపై చర్చకు స్పీకర్ అనుమతి ఇవ్వాలి

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడేటప్పుడు అడ్డు తగలకుండా స్పీకర్ చర్యలు తీసుకోవాలి

సభ సజావుగా జరగాలని మేము కోరుకుంటున్నాము

## పెట్రోల్, డీజిల్, ఎరువులపై యుద్ధ ప్రభావం

యుద్ధాల్లో స్పష్టమైన విజేతలు ఉండటం చాలా అరుదు. సామాన్య ప్రజలే తరచూ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుంది.ప్రపంచ ఇంధన మార్కెట్లు, సరఫరా గొలుసులు అస్తవ్యస్థంగా మారడంతో, కొన్ని దేశాలు తీవ్ర ఆర్థిక పర్యవసనాలను ఎదుర్కోవాల్సి వస్తోంది.అయితే ఇంతటి అనిశ్చితిలోనూ కొన్ని దేశాలు సరికొత్త వ్యూహాత్మక అవకాశాల కోసం చూస్తున్నాయి.ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆ ప్రాంతంలో ప్రతికూల పరిణామాలను కలిగిస్తోంది.గల్ఫ్ దేశాలను అస్థిరపరిచింది. మధ్య ప్రాచ్యంలోని వేలాది మంది ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో తమ ఇళ్లను విడిచి బయటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.చమురు ధరల పెరుగుదల, గల్ఫ్‌లో హోర్ముజ్ జలసంధి వద్ద సముద్ర రవాణాకు కలుగుతున్న అంతరాయం వ్యాపారులకు, వినియోగదారులకు మరింత ఖర్చును పెంచుతోంది.ఇరాన్ రష్యాకు కీలకమైన మిత్రదేశం. అత్యంత ముఖ్యమైన సైనిక భాగస్వామి. సిరియాలో బషర్ అల్-అసద్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చడం, వెనెజ్వెలాలో నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత.. మాస్కోకు దౌత్యపరంగా ఎదురైన మరో ఎదురుదెబ్బ ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించడం.అయితే, మధ్య ప్రాచ్యంలో నెలకొన్న సంక్షోభం యుక్రెయిన్‌తో రష్యా తలపడుతోన్న యుద్ధానికి ప్రయోజనకరంగా మారవచ్చు. ఎందుకంటే, అమెరికా తన సైనిక బలగాలను మధ్య ప్రాచ్య సంక్షోభం వైపు మళ్లించవచ్చు." పేట్రియాట్ క్షిపణులు, ఇంటర్‌సెప్టార్లు తగ్గిపోవడం రష్యాకు ప్రయోజనకరంగా మారుతుంది. దీనివల్ల యుక్రెయిన్‌కు అందే ఆయుధాల సంఖ్య తగ్గిపోతుంది" అని సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన పారిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ స్టడీస్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ నికోల్ గ్రాజేవ్‌స్కీ పర్షియన్‌కు చెప్పారు.తెహ్రాన్‌కు షాహెద్ డ్రోన్ల అవసరం పెరిగినందువల్ల యుక్రెయిన్‌లో మాస్కో సామర్థ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపకపోవచ్చని నిపుణులు అంటున్నారు."యుక్రెయిన్‌తో యుద్ధం మొదలైనప్పుడు ఒక నిర్దిష్ట కాలం పాటు రక్షణ సహకారాల్లో భాగంగా రష్యా ఇరాన్‌పై ఆధారపడింది. అప్పుడు ఇరాన్ షాహెద్ డ్రోన్లను అందించింది. ముఖ్యంగా 2022-23ల్లో వీటి ప్రొడక్షన్ టెక్నాలజీని, ఈ డ్రోన్ల లైసెన్స్‌లను రష్యాకు అందించింది" అని అమెరికాలోని సెంటర్ ఫర్ నాన్-ప్రొలిఫరేషన్ స్టడీస్‌కు చెందిన యురేసియా డైరెక్టర్ హన్నా నోట్ తెలిపారు.'ఇప్పుడు యుక్రెయిన్‌లో యుద్ధం కొనసాగించడానికి రష్యాకు ఇరాన్ మద్దతు అవసరం లేని దశలో ఉంది. రష్యా సొంతంగా షాహెద్ డ్రోన్లను ఉత్పత్తి చేసుకోగలదు" అని తెలిపారు.ఇదే సమయంలో చమురు, గ్యాస్ సరఫరాలకు అత్యంత కీలక మార్గమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో చమురు ధరలు పెరిగాయి. ఇది యుక్రెయిన్ యుద్ధంతో తీవ్ర ఒత్తిడికి గురైన రష్యాకు కొంత ఆర్థిక ఉపశమనం కలిగిస్తుంది.రష్యా బడ్జెట్ ఎక్కువగా ఆ దేశ చమురు ఎగుమతులపైనే ఆధారపడింది. అప్పట్లో బ్యారల్ చమురు ధర 59 డాలర్లు ఉండేది. ప్రస్తుతం ముడి చమురు ధర గణనీయంగా పెరిగింది. ఒకానొక సమయంలో బ్యారల్ సుమారు 120 డాలర్లకు ఎగిసింది.గల్ఫ్‌లోని ప్రముఖ చమురు ఉత్పత్తిదారులు ఉత్పత్తిని తగ్గించడంతో.. ప్రస్తుతం చైనా, భారత్ వంటి ముఖ్యమైన మార్కెట్లకు రష్యా మరింత ఎక్కువగా ఎగుమతి చేసే అవకాశం ఉంది."గతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా అమెరికా భారత్‌ను అడ్డుకుంది. కానీ, ప్రస్తుతం సంక్షోభంతో భారత్‌కు కాస్త ఉపశమనాన్ని కల్పిస్తూ.. మళ్లీ రష్యా చమురు కొనుగోలుకు అనుమతిచ్చింది. కనీసం వచ్చే నెల వరకు ఈ కొనుగోళ్లు కొనసాగవచ్చు ' అని గ్లోబల్ ఎనర్జీ, కమోడిటీ మార్కెట్ ఇంటెలిజెన్స్ కంపెనీ ఆర్గస్ చీఫ్ ఎకనామిస్ట్ డేవిడ్ ఫైఫె చెప్పారు.ఈ సమస్యల నుంచి కొంత బయటపడేందుకు రష్యా చమురుపై ఆంక్షలను సడలించాలని ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి.ఇరాన్ యుద్ధం వల్ల చైనాపై పడే ప్రభావం ఏ మేర ఉంటుందో ఇంకా చూడాల్సి ఉంది.చైనా ముడిచమురు దిగుమతుల్లో కేవలం 12 శాతం మాత్రమే ఇరాన్ నుంచి వస్తుందని సెంటర్ ఆన్ గ్లోబల్ ఎనర్జీ పాలసీ తెలిపింది.పైగా, చైనాలో కొన్ని నెలలకు సరిపడా చమురు సరఫరాలున్నాయి. ఆ తర్వాత తేలికగా రష్యా సాయాన్ని కూడా చైనా కోరుతుండొచ్చు.అయితే యుద్ధం వల్ల, చైనా "ఎగుమతుల ఆధారిత పరిశ్రమల రంగం" ప్రభావితం చెందవచ్చని ఫైఫె తెలిపారు.ప్రాపర్టీ ధరలు పడిపోవడం, దేశీయ వ్యయం తగ్గిపోవడంతో సతమతమవుతున్న చైనా ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా పనిచేసేది, ఆ దేశ జీడీపీలో 20శాతం వాటా ఉన్న ఎగుమతులే.హోర్ముజ్ జలసంధిలో సముద్ర రవాణాకు నెలకొన్న అంతరాయం చైనాకు అంత పెద్ద సమస్య కాకపోవచ్చు. కానీ, చైనా ఉత్పత్తులు పశ్చిమానికి వెళ్లేందుకు అట్లాంటిక్ చేరుకోవడం క్లిష్టంగా మారవచ్చు.మరోవైపు, ఆసియా, యూరప్, ఆఫ్రికాలను కలిపే అరేబియన్ ద్వీపకల్పంలోని బాబ్ ఎల్-మాండెబ్ జలసంధిలో కూడా ఇరాన్ అండదండలున్న హౌతీలు దాడులు చేస్తున్నారు." ఇరాన్‌పై యుద్ధంలో చైనాకు దౌత్య అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. అమెరికాకు సమతూకంగా తనను తాను నిలబెట్టుకునేందుకు ఇది ప్రయత్నిస్తుంది" అని యూకే రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఫిలిప్ షెట్లర్ జోన్స్ చెప్పారు.మధ్య ప్రాచ్యంలోని చమురు, గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడ్డ ఆగ్నేయాసియా దేశాలు ఈ యుద్ధంతో ఎక్కువగా ప్రభావితమవుతాయి.కొన్ని ఇప్పటికే కఠినమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి. వీలైనంత త్వరగా ఆర్థిక ప్రభావాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నాయి.వియత్నాంలో ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి డీజిల్ ధర 60 శాతం పెరిగింది. వీలైతే ప్రతి ఒక్కరూ ఇళ్ల నుంచే పనిచేయాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది.మధ్య ప్రాచ్యం నుంచి ముడిచమురు దిగుమతులపైనే 95 శాతం ఆధారపడ్డ ఫిలిప్పీన్స్‌లో ఎమర్జెన్సీ సేవల్లో పనిచేసే వారు మినహాయించి ప్రభుత్వ రంగ ఉద్యోగులు ప్రస్తుతం వారానికి నాలుగు రోజులే పనిచేస్తున్నారు.పాకిస్తాన్‌లో కూడా ఇదే రకమైన ఆంక్షలను ప్రవేశపెట్టారు. వీలైనప్పుడల్లా వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలను జారీ చేస్తున్నారు. యూనివర్సిటీ తరగతులన్నీ ఆన్‌లైన్‌లోకి మారాయి.యుద్ధభయంతో భారీ కొనుగోళ్ల కారణంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇబ్బంది పడుతోంది. పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో, కార్లకు రోజుకు 10 లీటర్లు, మోటార్‌సైకిళ్లకు కేవలం రెండు లీటర్లు మాత్రమే ఇచ్చేలా పలు నిర్ణయాలను ప్రకటించింది.కానీ, యుద్ధం పర్యవసనాలు ఇంధన కొరతలకు మించి ఉండనున్నాయి.ప్రపంచవ్యాప్తంగా రైతులు తమ పంటల కోసం ఎరువులపై ఆధారపడ్డారు. ఈ ఎరువుల రవాణాలో అంతరాయాలు ఏర్పడితే, ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతకు ప్రమాదం వాటిల్లనుంది." ప్రపంచ యూరియాలో 30 శాతం హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంది. పెట్రో కెమికల్స్ నుంచి యూరియా వస్తుంది. ముడి చమురును శుద్ధి చేయడం ద్వారా పెట్రోకెమికల్స్ తయారవుతుంది. ప్రపంచ మార్కెట్ల నుంచి 30 శాతం యూరియాను తీసివేస్తే, ప్రపంచ ఆహార భద్రతపై తీవ్రమైన ప్రభావం చూపనుంది" థింక్ ట్యాంక్ చాథమ్ హౌస్ మిడిల్ ఈస్ట్ నిపుణులు నీల్ క్విలియం తెలిపారు.ప్రపంచంలో అతిపెద్ద గ్యాస్ ఎగుమతిదారుల్లో ఒకటైన, ఎరువుల కోసం యూరియాను ఉత్పత్తి చేసే ప్రధాన సంస్థల్లో ఒకటి ఖతార్ ఇంధన స్థావరాలపై దాడులు జరిగాయి. ఈ దాడులతో కంపెనీలు తమ ఉత్పత్తి, డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేసేలా అత్యవసర చర్యలను ప్రకటించాల్సి వచ్చింది."ఆహార భద్రత , ద్రవ్యోల్బణంపై ప్రభావాన్ని మీరు చూడొచ్చు" అని క్విలియం తెలిపారు."ఈ ప్రభావం ఏ మేర ఉంటుందో ఇంకా లెక్కించలేదు. కానీ, పంటలకు ఇబ్బందులు ఎదురైతే, ఎరువుల కోసం రైతులు ఇబ్బంది పడితే మనం దీర్ఘకాలిక ప్రభావాన్ని చూడాల్సి రావచ్చు" అన్నారు.

# అఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి

## పాక్ వైమానిక దాడిలో400 మంది మృతి



న్యూ డిల్లీ మార్చ్ 17 ;అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

పాక్ వైమానిక దాడిలో400 మంది మృతి

కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) పాక్ వైమానిక దాడి జరిపిందని ఆఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఫ్గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఫ్గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఫ్గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు.

ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేయలేదు.. ఖండించిన పాక్

కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఫ్గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది.

ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

## జగ్గారెడ్డిని పిసిసి అధ్యక్షుడిగా చేయాలి: కోమటిరెడ్డి



హైదరాబా ద్ మార్చ్ 17 : ఎప్పుడూ జనంలో ఉండే మాస్ లీడర్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. పిసిసి అధ్యక్షుడిగా జగ్గారెడ్డిని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ లాబీలో కోమటి రెడ్డి చిట్ చాట్ చేశారు. జగ్గారెడ్డి మరో పిజెఆర్.. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారని కొనియాడారు. జగ్గారెడ్డి పిసిసి చీఫ్ అయితే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు వస్తాయని తెలియజేశారు. హామ్ రోడ్ల టెండర్లు ఇంకా ఖరారు కాలేదని, కాంట్రాక్టర్లు రింగ్ అయ్యారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఎలా అంటారు? అని ప్రశ్నించారు. హరీష్ రావు రికార్డుగా మాట్లాడితే అన్నింటికీ జవాబు చెప్తానని, కమీషన్ల కోసమే కాళేశ్వరంలో నాసిరకమైన మోటార్లు ఉపయోగిస్తున్నారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.

## ఒంటిమిట్టలో నిత్యాన్నదాన పథకం

కడప, మార్చి 16,తిరుమల తరహాలోనే ఒంటిమిట్టలోనూ నిత్యాన్నదానం కార్యక్రమం ప్రారంభమైంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చేతుల మీదుగా సోమవారం నిత్యాన్నదానం కార్యక్రమం ప్రారంభమైంది. ఇకపై తిరుమల తరహాలోనే ఒంటిమిట్టలోనూ భక్తులకు నిత్యాన్నదానం అందుబాటులో ఉంటుంది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నిత్యం మూడు పూటలా భక్తులకు అన్నదాన వితరణ జరుగుతుందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఒంటిమిట్ట రామాలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు తీపికబురు. తిరుమల తరహాలోనే ఒంటిమిట్టలోనూ నిత్యాన్నదానం కార్యక్రమం అందుబాటులోకి వచ్చింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు.. ఒంటిమిట్టలో నిత్యాన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. సోమవారం ఒంటిమిట్టలోని ఆలయాన్ని దర్శించుకున్న టీటీడీ ఛైర్మన్.. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానాల తరఫున నిత్యాన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇకపై ఒంటిమిట్టలో భక్తులకు ప్రతిరోజూ మూడు పూటల అన్నప్రసాదాలు అందించనున్నారు. మరోవైపు ఒంటిమిట్టలోని కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 26వ తేదీ నుంచి ఏప్రిల్ ఐదో తేదీ వరకూ జరగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.మరోవైపు ఒంటిమిట్ట లో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టీటీడీ పర్యవేక్షిస్తోంది.

## రాష్ట్రంలో పెచ్చుమీరుతున్న రాజకీయ దాడులు పక్షపాత వైఖరిపై అవలంబిస్తున్న పోలీసులు డీజీపీ కి బిజెపి బృందం ఫిర్యాదు



హైదరాబాద్ మార్చ్ 17 ;బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని పార్టీ ప్రతినిధుల బృందం ఈరోజు తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసి వినతిపత్రం సమర్పించారు.ముఖ్యంగా నల్గొండ జిల్లా చండూరులో బిజెపి నాయకులపై జరిగిన హత్యాయత్నాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ దాడిలో బిజెపి నాయకులు, కార్యకర్తలకు తీవ్ర గాయాలైనప్పటికీ, పోలీసులు నిందితులకు అనుకూలంగా బలహీనమైన సెక్షన్లతో కేసు నమోదు చేయడాన్ని ఖండించారు. అలాగే వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో స్థానిక పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడంపై నిరసన వ్యక్తం చేశారు. బాధితులపైనే కేసులు పెట్టడం పోలీసుల పక్షపాతానికి నిదర్శనమని మండిపడ్డారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడి పట్ల డీఎస్పీ అనాగరికంగా వ్యవహరించిన తీరును ఫిర్యాదులో పేర్కొన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లో పనిచేస్తూ, ప్రతిపక్ష బిజెపి కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డీజీపీ గారిని బిజెపి బృందం డిమాండ్ చేసింది. ఈ బృందంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జయశ్రీ, సీనియర్ నాయకులు మారుతీ కిరణ్ , రామకృష్ణ మరియు సీనియర్ న్యాయవాది ఆంథోనీ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి వెళ్లనున్న రేవంత్ రెడ్డి



మంగళవారంనాడు మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తో, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తో భేటి అయ్యే అవకాశం..రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై కూడా చర్చించే అవకాశం..తెలంగాణ నుంచి కొత్తగా రాజ్యసభ కు ఎన్నికైన అభిషేక్ మను సింగ్వి, వేం నరేందర్ రెడ్డి శ్రీ ఖర్గే గారికి, రాహుల్ గాంధీ తో మర్యాద పూర్వకంగా కలిసి అవకాశం...

# ముఖ్యమంత్రి చేసిన డిక్లరేషన్లకు ప్రజల దృష్టిలో జీరో వాల్యూ.

### 420 ఎగనామాలు..మూడున్నర కోట్ల మందికి పంగనామాలు!

### గవర్నర్ ప్రసంగం అంటే ఎంతో ప్రాధాన్యత ఉంటుంది.

### గవర్నర్ ప్రసంగంపై కెటిఅర్ ప్రసంగం

గవర్నర్ ప్రసంగంపై కెటిఅర్ ప్రసంగం

గవర్నర్ ప్రసంగం అంటే ఎంతో ప్రాధాన్యత ఉంటుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి గవర్నర్ ప్రసంగంలో తమిళసై , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించే అంశం పైన, ఫైలు పైన సంతకం చేశారని ప్రకటించారు.

దీనితో పాటు రాహుల్ గాంధీ కూడా మొదటి క్యాబినెట్‌లోనే ఆరు గ్యారెంటీలను చట్టబద్ధత తెస్తామని చెప్పారు. అయినా ఇప్పటిదాకా ఆ ఫైలు ఎక్కడికి పోయింది?

ముఖ్యమంత్రి ప్రజల మధ్య బహిరంగ వేదిక పైన సంతకం చేసిన ఆరు గ్యారెంటీలు, చట్టబద్ధత ఫైలు ఎక్కడికి పోయింది?

మాయమైనటువంటి ఆ ఫైల్‌కు సంబంధించిన అంశం పైన ప్రత్యేక సిట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

గవర్నర్ ప్రసంగానికి విలువ, విశ్వసనీయత లేకుండా చేసిన ప్రభుత్వం ఇది. మొదటి గవర్నర్ ప్రసంగానికే విలువ లేనప్పుడు, మూడవ గవర్నర్ ప్రసంగానికి ఏమి విలువ ఉంటుంది?

సిఎం సంతకం చేసిన ఫైల్ కు దిక్కులేకుంటే ఈ ప్రభుత్వాన్ని ఏవరు నమ్ముతారు

ముఖ్యమంత్రి చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ, ముఖ్యమంత్రి చేసిన ఫైల్‌కు జీరో వాల్యూ.

ముఖ్యమంత్రి చేసిన డిక్లరేషన్లకు ప్రజల దృష్టిలో జీరో వాల్యూ. ఇవన్నీ చూస్తుంటే విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ ఉన్నదని అర్థమవుతున్నది.

100 రోజుల్లోనే గ్యారెంటీలు అమలు చేస్తామని దినపత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల విలువ రెండున్నర లక్షలు ప్రతి కుటుంబానికి అని చెప్పారు. మరి ఇప్పటిదాకా రెండున్నర సంవత్సరాలు అవుతున్నా.. ఈ రెండున్నర లక్షల లబ్ధి కలిగిన ఒక్క కుటుంబమైనా రాష్ట్రంలో ఉన్నదా?

గవర్నర్ ప్రసంగంలో రెండున్నర సంవత్సరాలుగా జరిగిన పొరపాట్లను, సమస్యలను ప్రస్తావిస్తారని అనుకున్నాం.

ఆరున్నర లక్షల రేషన్ కార్డులను గత ప్రభుత్వం ఇచ్చిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇదే సభలో చెప్పారు.

సభలో మంత్రులు చెప్పిన మాటలకు విలువ లేకుండా సభ్యులు అబద్ధాలు చెబితే స్పీకర్ ఆపాలి.

సభ బయట ఎలాగో అబద్ధాలే చెప్తున్నారు, కనీసం శాసనసభలోనైనా నిజాలు చెప్పాలి.

ఆనాడు కాళోజీ 'ఇది నా గొడవ కాదు.. మీ గొడవ' అన్నారు. మేము కూడా ఈరోజు ప్రజల సమస్యలను సభలో ప్రస్తావిస్తున్నాం.

మోసాల కాలంలో నిజం చెప్పడమే అతి గొప్ప విప్లవం అన్న జార్జ్ ఆర్వెల్ మాట ఈరోజు రాష్ట్రానికి సూట్ అవుతుంది.

ఆరు గ్యారెంటీలతో మోసపోయిన మహిళలు, వికలాంగులు, ఆడబిడ్డలు, రైతన్నలు ఏమన్నా ధన్యవాదాలు చెప్పాలా అని ప్రభుత్వం స్పష్టం చేయాలి.

టీఏలు, డీఏలు రాక నరకయాతన పడుతున్న పెన్షనర్లు ఏమన్నా చెప్పాలా?"

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంవత్సరాలు మారిపోతున్నాయి కానీ ఆరు గ్యారెంటీల్లో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు

ఇచ్చింది అభయహస్తం కానీ అమలు మాత్రం భస్మాసుర హస్తం గా మారింది

మొత్తం రాష్ట్ర ప్రభుత్వ పాలన కూలగొట్టు చెడగొట్టు పడగొట్టు అన్నట్లుగా మారింది

రేపో ..ఎల్లుండో పరాభవ నామ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం!

కానీ..ప్రజలకు మాత్రం అన్ని పరిహాస నామ సంవత్సరాలే!

మూడు ముక్కల్లో మీ పాలన గురించి చెప్పాలంటే..

ఎగ్గొట్టు..కూలగొట్టు..చెడగొట్టు! అన్నట్టు మారింది

ఏమున్నది చెప్పుకోవడానికి 28 నెలల్లో..!

బాకీలు...బకాయిలు ! డైవర్షన్లు..కమీషన్లు!

బుల్డోజర్ల చప్పుళ్లు..బూతుల మోతలు

ఆల్‌టైం రికార్డు అప్పులు..క్యూలైన్లలో చెప్పులు!

ఇదే మిగిలింది

420 ఎగనామాలు..మూడున్నర కోట్ల మందికి పంగనామాలు!

నోటిఫికేషన్లు నిల్లు..లూటిఫికేషన్లు ఫుల్లు! అన్నట్టు మారింది

చెక్ డ్యాముల పేల్చివేత...అడుగడుగునా అణచివేత క్రెడిట్ చౌర్యం.. భూముల బేరం

ఇదే కాంగ్రెస్ తీరు

స్కాములు కళకళ..స్కీములు వెలవెల...రైతన్నలకు బేడీలు..నిరుద్యోగుపై లాఠీలు మెగుతున్నాయి

ఫిరాయింపులు కంపు..బస్సు చార్జీల వాయింపు...ఫుడ్ పాయిజన్ చావులు..ఫుట్ బాల్ సరదాలే సరిపోయింది

గల్లీల్లో చెత్త కుప్పలు..ఢిల్లీకి విమాన యాత్రలు... మాటలు ధడేల్ ..చేతలు తుపేల్!

దరఖాస్తులు..దప్తర్లు..దండాలు అన్నట్లు మారింది

నిన్నటి గ్యారెంటీ కార్డులు.. నేడు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయి!

టీ 20 వరల్డ్ కప్ పెడితే.. ఇండియా గెలిచింది!

420 వరల్డ్ కప్ పెడితే.. మాత్రం మీరే గెలుస్తారు!

420 హామీల మీ మేనిఫెస్టో రికార్డును ఇంకెవ్వరూ బ్రేక్ చేయలేరు..!

ఎలక్షన్స్ ముందు మీ మేనిఫెస్టో... వరాల గుట్టలు పేరుకుపోయినాయి

ఎన్నికల తర్వాత మీ మేనిఫెస్టో..చిత్రగుప్తుడి చిట్టా లెక్క మారింది

ఒకసారి..చదివి చెప్పండి ఇందులో ఎన్ని పూర్తి చేస్తారో ఎన్ని పూడ్చి వేసారో!

ఓట్లకు ముందు దానకర్ణ.. ఓట్ల తర్వాత కుంభకర్ణ..! మాదిరి ఉంది

అప్పుడు.. అపర దాన కర్ణుడిలా అందరికీ వాగ్దానాలు ఇచ్చారు.. ఇప్పుడు ఎవరొచ్చి ఏం అడిగినా కలియుగ కుంభకర్ణుడిలా ఉలకరు..పలకరు!

భారతదేశ ఎన్నికల చరిత్రలోనే కాదు... ప్రపంచ ఎలక్షన్ హిస్టరీలో కూడా ఇట్లాంటి బురిడీ మేనిఫెస్టో లేదు !

సమావేశాలు..సమీక్షలు ఆఖరికి కేబినెట్ భేటీలు కూడా ఢిల్లీలో జరుగుతున్నట్టున్నాయి!

ఎల్లయ్య గొంగడి ఎక్కడ వుందంటే..ఎక్కడ ఏసిన్నో అక్కడే వుంది అన్నట్టుగా వుంది!

నిన్న హామీల వరద..ఇప్పుడు బూతుల బురద!

నిన్న డిక్లరేషన్ల మోత... ఇప్పుడు ఎగవేతల జాతా!

ఇచ్చింది గ్యారెంటీలు తాటాకంత.. అమలు చేసింది చింతాకంత!

ఇస్తామన్నది ఏనుగు.. ఇచ్చింది ఎలుకను!

పని చారాణా..ప్రచారం బారాణా !

మాటలు కోటలు దాటుతున్నాయి..కాళ్లు తంగేళ్లు దాటట్లేదు!

ఇక్కడ జనం అచ్చ తెలుగులో గోడు వెళ్లబోసుకుంటున్నారు!

మీరేమో...మలయాళం..మరాఠీ..బిహారీ..హిందీ భాషల్లో గొప్పలు చెప్పుకుంటున్నారు!

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం ,ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం



## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్: జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీయూడబ్ల్యూజే), తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్కడేషన్ కార్డుల జారీలో కానీ అక్కడేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17 :** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ తో కలిసి సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వెంకట్రావుపేట,దౌడపల్లి, చందారం గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పట్టాలని,ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.గృహాలు, వ్యాపార సముదాయాల వద్ద చెత్తను రోడ్లపై,మురుగు కాలువలలో వేయకూడదని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని,నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ పథకం నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రానున్న వేసవిలో ప్రజలకు నిరంతరంగా నీటిని అందించే విధంగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావహుల వ్యూహం - ప్రతిపక్షాల లీకులు

విజయవాడ, మార్చి 16,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా సెగలు పుట్టిస్తున్న కేబినెట్ విస్తరణ వార్తలపై స్పష్టత వస్తోంది. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ప్రచారానికి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు పొంతన లేదని ...చంద్రబాబు మార్క్ రాజకీయం తెలిసిన ఎవరైనా.. ఈ తరుణంలో మంత్రివర్గ మార్పులు సాధ్యం కాదని అంచనా వేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల మధ్య రాష్ట్రాన్ని నడుపుతున్నారు. అమరావతి నిర్మాణానికి నిధుల సమీకరణ, పోలవరం పనుల పునరుద్ధరణ వంటి భారీ లక్ష్యాలు ఆయన ముందున్నాయి. ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు కూడా పూర్తికాకముందే మంత్రివర్గంలో మార్పులు చేస్తే, అది అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు పాలనాపరమైన అయోమయానికి దారితీస్తుంది. అందుకే, ప్రస్తుతం తన ఫోకస్ అంతా మిషన్ బిల్డ్ ఏపీ పైనే తప్ప, రాజకీయ పదవుల పంపకంపై లేదని ఆయన స్పష్టమైన సంకేతాలిస్తున్నారు.సాధారణంగా చంద్రబాబు మంత్రులకు తనదైన శైలిలో రిపోర్ట్ కార్డ్స్ ఇస్తుంటారు. ప్రస్తుతం ఉన్న మంత్రులు తమ శాఖలపై పట్టు సాధించి, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపడానికి కనీసం రెండేళ్ల సమయం ఇవ్వాలని ఆయన భావిస్తున్నారు. అప్పుడే ఎవరు సమర్థులు, ఎవరు విఫలమయ్యారనేది స్పష్టమవుతుంది. ఇప్పుడున్న మంత్రుల పనితీరును ర్యాంకింగ్‌ల ద్వారా పర్యవేక్షిస్తున్న సీఎం, ఇప్పుడే మార్పులు చేసి వారిలో నిరాశ నింపడం కంటే, వారిని మరింత ఉత్సాహపరిచి పని చేయించుకోవడమే ఉత్తమమని భావిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణ వార్తలు పుట్టడానికి రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, పదవులు ఆశిస్తున్న సీనియర్ ఎమ్మెల్యేలు తమ పేర్లను చర్చల్లో ఉంచడం ద్వారా అధిష్టానంపై ఒత్తిడి పెంచాలని చూడటం. రెండు, కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నాయని చూపేందుకు ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా ఇటువంటి లీకులను వదిలి ఉండవచ్చు. అయితే, పవన్ కళ్యాణ్ , చంద్రబాబు మధ్య ఉన్న దృఢమైన సమన్వయం దృష్ట్యా, ఇటువంటి ప్రచారాలు కూటమిపై పెద్దగా ప్రభావం చూపడం లేదని భావిస్తున్నారు. ప్రభుత్వానికి ఇప్పుడు అతిపెద్ద సవాలు సూపర్ సిక్స్ హామీల అమలు. ఉగాది నాటికి ఇళ్ల పట్టాల పంపిణీ, గృహ నిర్మాణ పనుల్లో వేగం పెంచడంపై సీఎం సీరియస్ డెడ్ లైన్లు విధించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, రాజకీయ సమీకరణాల కోసం పదవులు పంచుకుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని చంద్రబాబుకు తెలుసని అంటున్నారు. రాజకీయాల కంటే ప్రజా సేవ అన్న నినాదంతోనే ముందుకు వెళ్లాలని ఆయన తన కేబినెట్ సహచరులకు సైతం దిశానిర్దేశం చేస్తున్నారు. ఉగాది నాటికి మంత్రి పదవులు దక్కుతాయని ఎదురుచూస్తున్న ఆశావహులకు నిరాశే మిగిలేలా ఉంది.

# మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులకు మెడల్స్ అందజేసిన మండల విద్యాధికారి బి అశోక్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి17(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల విద్యాధికారి అశోక్ జెడ్ పి హెచ్ ఎస్ ఘనాపూర్ హైస్కూల్లో మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు కరాటేమాస్టర్ అశోక్ మరియు ఎంఈఓ బి అశోక్ ప్రాథమిక పాఠశాల కోతుల పూర్, గనపూర్ స్కూల్లో సందర్శించారు అక్కడ రికార్డులను పరిశీలించి విద్యార్థులను వారి యొక్క ప్రతిభను పరిశీలించి టీచర్లతో మాట్లాడడం జరిగింది విద్యార్థిలకు నాణ్యమైన విద్యను తరగతికి తగిన సామర్థ్యాలనుఅందించాలని చెప్పి ఆ తర్వాత అక్కడ ఉన్నటువంటి టీచర్స్ మండల విద్యాధికారిని సన్మానించడం జరిగింది. ఆ తర్వాత ప్రాథమిక పాఠశాల వీర్లపల్లికి వెళ్లి అక్కడ కూడా స్కూల్ యొక్క రికార్డులను పరిశీలించి విద్యార్థుల యొక్క రీడింగ్ రైటింగ్ స్కిల్స్ చూడడం జరిగింది ఆ తర్వాత ప్రాథమిక పాఠశాల మర్పల్లి కి రావడం జరిగింది అక్కడ కూడా స్కూల్ యొక్క రికార్డులను పరిశీలించి అక్కడ టీచర్లతోని మాట్లాడి విద్యార్థులను ఇంగ్లీషు తెలుగు చదివించడం జరిగింది ఆ తర్వాత టీచర్స్ తోని చర్చించి అక్కడ నుంచి పదవ తరగతి రాస్తున్నటువంటి సెంటర్ స్కూల్ జడ్.పి.హెచ్.ఎస్ మర్పల్లి కలాన్ కు వెళ్లడం జరిగింది పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కావలసినటువంటి వసతులు ఉన్నాయా లేదా అని చూసి అక్కడ ఉన్నటువంటి సిఎస్ నీలకంఠంతో చర్చించడం జరిగింది విద్యార్థులు ప్రశాంతంగా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని వారికి కావలసినటువంటి వసతులు అన్ని ఏర్పాటు చేయాలని ప్రతి రూంకు ఫ్యాన్లు ఉండే విధంగా వెల్తురు ఉండే విధంగా లైటింగ్ అదేవిధంగా త్రాగడానికి మంచినీరు అదే విధంగా టాయిలెట్స్ ఉండే విధంగా చూసుకోవాలని సిఎస్ తో చర్చించడం జరిగింది ఎంఈఓ కూడా ఆ యొక్క సెంటర్లు అన్నీ పరిశీలించడం జరిగింది అన్ని ఉన్నట్టు కూడా గుర్తించడం జరిగింది . ఆ తర్వాత ఎంఈఓ ఆఫీస్ కి వెళ్లి అక్కడ టీచర్ యొక్క మెడికల్స్ బిల్లు తీసుకోవడం జరిగింది టీచర్లకు ఎటువంటి పని ఉన్న టీచర్లయొక్క పని చేయడానికి మేము ముందుంటామని వారు కూడా విద్యార్థులకు మంచి బోధన అందించాలని టీచర్లకు చెప్తున్నామని మండల విద్యాధికారి అన్నారు టీచర్ ఎవరైనా కూడా ఆఫీసులో చుట్టూ తిరిగే అవసరం ఉండదని మీయొక్క పనులు ఏం ఉన్నప్పటికిని ఫోన్ కాల్ చేస్తే చాలని మీయొక్క పని చేసి పెడతామని మండల విద్యాధికారి అన్నారు కానీ మీరు మాత్రం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో మంచి నాణ్యమైన విద్యను అందించాలని మన పాఠశాలలకు టీచర్లకు ప్రభుత్వ పాఠశాల చదివిస్తున్న తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చేలా విద్యార్థులకు మంచి గ్రేడింగ్ వచ్చేలా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని మర్పల్లి మండల విద్యాధికారి బి అశోక్ తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఆర్పి మల్లేశం పాల్గొన్నారు




# మంజీరా నదిలో పరిశ్రమల కలుషిత వాటర్ భారీ సంఖ్యలో చేపల మృతి



**అందులో నియోజకవర్గం ప్రతినిధి మార్చి 17 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** చౌటకూర్ మండలం వెండికోలు, సమీపంలోని మంజీరా నదిలోకి కలుషిత పరిశ్రమల వాటర్ వదలడంతో, నదిలో ఉన్న చేపలు, కుప్పలు కుప్పలుగా మరణించడం జరిగింది, ఈ యొక్క పరిశ్రమల కలుషిత వాటర్ ని, వేరే ఇతర ప్రదేశాలలో వదలక, నేరుగా నక్క వాగులో నుంచి, మంజీరా నదిలో వదలడంతో చేపలకు ముప్పు వాటిల్లిందని, సమీప గ్రామ ప్రజలు పశువుల కాపరులు, తమ పశువులు ఈ నీరు తాగితే ఏమవుతుందోనని ఆందోళనలో ఉన్నారు, ఏ కంపెనీల నుండి వ్యర్థాలు నదిలో కలుస్తున్నాయో దీనికి సంబంధిత అధికారులు వాటిని గుర్తించి, ఇప్పటికైనా తగిన జాగ్రత్తలు తీసుకొని వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని మంజీరా పరివాహక

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు...
## టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్...




పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ భవన్ లో మంగళవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు మరియు ముస్లిం ఉద్యోగస్తులకు ఇఫ్తార్ విందును ఇచ్చినట్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్, జిల్లా కార్యదర్శి షర్ఫుద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగ మిత్రులు సోదరులు పవిత్రంగా ఉంటారని,ఈ మాసంలో ఒకరోజు వారికి ఇఫ్తార్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు కొత్త బాలాజీ, చెన్నకేశవులు,పి.కళ్యాణ్ కృష్ణారావు,జ.కే.వెంకటేష్, శ్రావణ్,కరిముల్లా,రహీం అహ్మద్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముస్లిం ఉద్యోగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారి మృతదేహంతో బంధువుల రాస్తారోకో

విజయవాడ బాపులపాడు మండలం వీరవల్లీ వద్ద సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన మూడేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన లో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు , గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఘటన స్థలం వద్ద చిన్నారి మృతదేహాన్ని వుంచి ఆందోళన చేసారు. చిన్నారి మృతికి కారణమైన లారీ డ్రైవర్, ,లారీ యాజమాన్ని తక్షణమే అరెస్ట్ చేయాలని రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేసారు.

# గోపులారం దోతి శారి ఫంక్షన్ చిన్నారులను ఆశీర్వదించిన గ్రామ సర్పంచ్



**సంగారెడ్డి నియోజకవర్గం ప్రతినిధి మార్చి 17 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా మున్ పల్లి మండలం గోపులారం గ్రామంలో నూతన ధోతి వస్త్ర ఆదరణ ఫంక్షన్లో చిన్నారులను ఆశీర్వదించిన గ్రామ సర్పంచ్ బుడ్డ రమేష్ మాజీ ఎంపీటీసీ పాండు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు నవ యువకుడు పిలిస్తే పలికే మంచి మనసున్న మా ఇంటి మహారాజు మహేందర్ చిన్నారుల ఫంక్షన్ లో బంధుమిత్రులతో కలిసి ఆనందంగా ఆప్యాయంగా ఆకాశమంత ఎత్తు అభిమానంతో హ్యాపీగా ఫంక్షన్ కార్యక్రమంలో బంధుమిత్రులు కుటుంబ సభ్యులు రక్తసంబంధీకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా యువ నాయకుడు మహేష్ ధన్యవాదాలు తెలిపారు



## 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి
## తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు




**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి -17** మోసపూరితమైన మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని పట్టణానికి చెందిన బిజెపి నాయకులు తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిండు అసెంబ్లీలో వందేమాతరం గీతాన్ని ఆలపించకుండా అవమానించి బహిష్కరించి వెళ్లిన ఎంఐఎం పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. భారతదేశంలో నివసించాలంటే జాతీయ గీతం వందేమాతర గీతం ఆలపించాల్సిందేనని బిజెపి నాయకులు వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్లు కొండ్లెపు ముత్యం, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం, రేగుల రాజ్ కుమార్, బిళ్ళ కృష్ణ హరి, గుడిసె మనోజ్ కుమార్, వివేక్ రెడ్డి తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి -17** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయంలో భక్తులు మంగళవారం అమ్మవారికి బోనం సమర్పించడం, కల్లుతో బెల్లం శాఖ పూసిన తదనంతరం పట్నాలు వేయడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది.

భక్తులు అమ్మవారిని దర్శించుకుని వివిధ మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పారిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తుల



దాహార్తిని తీర్చేందుకు కూల్ వాటర్ బబుల్స్ ద్వారా తాగునీరు అందుబాటులో ఉంచి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చూస్తున్నారు.

## అన్నార్తులకు అండగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్
## 1792 రోజులుగా కొనసాగుతున్న ట్రస్ట్ సేవలు



ప్రజాబలం ప్రతినిధి (వేములవాడ మార్చి -17) ఆకలితో ఆలుమటిస్తున్న వారికి అండగా నిలిచిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవలు 1792 రోజులుగా దాతల సహకారంతో ప్రతిరోజు కొనసాగుతూ వివాహ మహోత్సవాల రూపంగా, పుట్టినరోజులు రూపంగా, ఎలాంటి శుభకార్యాలు ఉన్న అన్నార్తులకు ఒక్క పూట భోజనం అందించడమే లక్ష్యంగా ట్రస్టు సేవలు కొనసాగిస్తున్నారు. అలాగే భీమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులు గాని పట్టణ ప్రజలు గాని




దాతల సహకారంతో ప్రతిరోజు వారు భోజనాలు అందించడం సుసాధ్యం కానిధి సాసాధ్యం చేసేలా వేములవాడలో ట్రస్టు సేవలు మరింత ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.

# సువేంద్ర అక్కడి నుంచే పోటీ...

కోల్ కత్తా, మార్చి 17,(న్యూస్ పల్స్)త అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ నుంచి బరిలో నిలిచిన పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. తన మాజీ అనుచరుడు, బీజేపీ నేత సువేందు అధికారి చేతిలో ఓటమి పాలయ్యారు. ఈసారి కూడా దీదీని సువేందు ఢీకొట్టబోతున్నారు. బెంగాల్ ఎన్నికలకు 144 మంది అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ సోమవారం విడుదల చేయగా... ప్రస్తుతం మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్న భవానీపూర్ నుంచి తమ అభ్యర్థిగా ప్రతిపక్ష నేత సువేందును ప్రకటించింది. నందిగ్రామ్ నుంచి కూడా సువేంద్ పోటీ చేయనున్నారు. అయితే, దీదీ ఎక్కడ నుంచి పోటీ చేస్తారనేది ఇంకా స్పష్టత లేదు. కానీ, భవానీపూర్ నుంచే మళ్లీ బరిలోకి దిగుతారనే ప్రచారం జరుగుతోంది.

వరుసగా ఇదే నియోజకవర్గానికి మమతా మూడుసార్లు విజయం సాధించారు. పశ్చిమ్ బెంగాల్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.కమ్యూనిస్టుల కంచుకోటను బద్దలుకొట్టి 2011లో మమతా బెనర్జీ అధికారంలోకి రావడంలో 'నందిగ్రామ్' కీలక పాత్ర పోషించింది. నాటి కమ్యూనిస్ట్ ప్రభుత్వ చేపట్టిన భూసేకరణకు వ్యతిరేకంగా మమతా నాయకత్వంలో టీఎంసీ చేపట్టిన ఉద్యమంలో సువేందు అధికారి ఆమెకు తోడుగా ఉన్నారు. తర్వాత అక్కడ నుంచే అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కానీ 2021లో మమతా బెనర్జీపై ఆయననే బీజేపీ ఆయుధంగా ప్రయోగించింది. పోరాటంలో ఎప్పుడూ వెనక్కి తగ్గని దీదీ.. నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ సీటులో 1956 ఓట్ల తేడాతో సువేందు గెలిచి, పైచేయి సాధించారు. నందిగ్రామ్ అధికారికి అండగా నిలుస్తోందన్న విషయం.. ఆ మరుసటి ఏడాది జరిగిన సహకార సంస్థ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో స్పష్టమైంది.అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా తృణమూల్ కాంగ్రెస్ గెలిచి హ్యాట్రిక్ కొట్టినా.. నందిగ్రామ్‌లో దీదీన ఓటమి ఎదుర్కొన్నారు. దీంతో తన సొంత నియోజకవర్గం భవానీపూర్ నుంచి మళ్లీ పోటీచేసి 50 వేలకుపైగా ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు.

గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి పేరుకు ముందు 'మాజీ' అనే పదాన్ని చేర్చాలని తాను కోరుకుంటున్నట్లు ప్రకటించిన అధికారి.. ఈసారి కూడా తాను పోటీచేయబోయే సీటు ఎంపిక ద్వారా ఒక స్పష్టమైన సందేశాన్ని పంపారు. "నందిగ్రామ్‌లో నేను ఆమెను ఓడించాను.. ఈసారి భవానీపూర్‌లో కూడా ఆమెను ఓడిస్తాను... 50,000 ఓట్ల తేడాతో ఆమెను మాజీ ముఖ్యమంత్రిగా మారుస్తాను" అని అధికారి పలు సందర్భాల్లో శపథం చేశారు.

కాగా, ఇటీవల బెంగాల్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భారీగా ఓటర్లను తొలగించారు. దీదీ కంచుకోట అయిన భవానీపూర్.. రాష్ట్రంలో అత్యధికంగా ఓటర్లను తొలగించిన నియోజవర్గాల్లో ఒకటి. ఈసీ గతవారం విడుదల చేసిన డేటా ప్రకారం నందిగ్రామ్ కంటే నాలుగు రెట్లు ఇక్కడ ఓట్లు తొలగించారు. భవానీపూర్‌లో మొత్తం 2,06,295 ఓట్లు ఉండగా 44,787 ఓట్లు... నందిగ్రామ్‌లో 2,78,211 ఓట్లు ఉండగా 10,599 ఓట్లను తొలగించారు. బెంగాల్ అసెంబ్లీకి రెండు దశల్లో ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిస్తారు.

# ప్రాణాలు తీసిన బైక్ ఇంజన్ పొగ

తిరుపతి, మార్చి 17, బైక్ ఇంజిన్ నుంచి వచ్చిన పొగ వల్ల నలుగురు చనిపోయిన ఘటన చాలా మందినిగ్ర్భాంతికి గురిచేసింది. సాధారణంగా బైక్ ఇంజిన్ నుంచి వచ్చే పొగ ప్రాణాలను తీస్తుందని ఎవరూ ఊహించరు. అయితే, మూసి ఉన్న గదుల్లో లేదా గాలి ఆడని ప్రదేశాల్లో వాహనాన్ని ఎక్కువ సేపు ఆన్ చేసి ఉంచినప్పుడు వెలువడే వాయువులను సైలెంట్ కిల్లర్స్ అని పిలుస్తారు. అదే నలుగురు ప్రాణాలను తీసింది.బైక్ లేదా ఏదైనా వాహన ఇంజిన్ పనిచేస్తున్నప్పుడు పెట్రోల్ అసంపూర్తిగా దహనం చెందడం వల్ల కార్బన్ మోనాక్సైడ్ అనే విషవాయువు వెలువడుతుంది. ఈ వాయువుకు రంగు, రుచి, వాసన ఉండవు. అందుకే గదిలో ఈ వాయువు నిండినట్లు కూడా ఎవరూ గుర్తించలేరు. కిటికీలు, తలుపులు మూసి ఉన్న ఇరుకైన ప్రదేశంలో బోర్ వేయించిన కొత్త బైక్ ఇంజిన్‌ను పరీక్షించే క్రమంలో దానిని ఎక్కువ సేపు ఆన్ చేసి ఉంచితే, గదిలోని ఆక్సిజన్ తగ్గిపోయి కార్బన్ మోనాక్సైడ్ స్థాయిలు వేగంగా పెరుగుతాయి.కార్బన్ మోనాక్సైడ్ ప్రాణాపాయకరంగా మారడానికి ప్రధాన కారణం అది మన రక్తంలోని హీమోగ్లోబిన్ తో జరిపే ప్రతిచర్య. సాధారణంగా హీమోగ్లోబిన్ ఆక్సిజన్‌ను మోసుకెళ్తుంది. కానీ ఆక్సిజన్ కంటే కార్బన్ మోనాక్సైడ్ హీమోగ్లోబిన్‌తో 200 నుండి 250 రెట్లు వేగంగా బంధాన్ని ఏర్పరుచుకుంటుంది. దీనివల్ల రక్తంలో కార్బాక్సీహీమోగ్లోబిన్ ఏర్పడుతుంది. ఫలితంగా రక్తానికి ఆక్సిజన్‌ను శరీర భాగాలకు చేరవేసే సామర్థ్యం నశిస్తుంది. దీనినే వైద్య పరిభాషలో కెమికల్ యాస్ఫిక్సియేషన్ అంటారు.ఈ విషవాయువు పీల్చినప్పుడు మొదట తలనొప్పి, కళ్లు తిరగడం, వాంతులు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే నిద్రలో ఉన్నప్పుడు లేదా మద్యం మత్తులో ఉన్నప్పుడు ఈ వాయువు శరీరంలోకి చేరితే, బాధితులు అసలు గుర్తించే లోపే స్పృహ కోల్పోతారు. మెదడు , గుండెకు ఆక్సిజన్ అందకపోవడంతో నిమిషాల వ్యవధిలోనే మరణం సంభవిస్తుంది. పుంగనూరు ఘటనలో కూడా మూసి ఉన్న గదిలో ఇంజిన్ పొగ నిండిపోవడం వల్లే బాధితులు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా బోర్ చేయించిన వాహనాల ఇంజిన్లు సెట్ అవ్వడానికి ఎక్కువ సేపు ఆన్ చేసి ఉంచుతారు, ఇలాంటప్పుడు తప్పనిసరిగా గాలి వెలుతురు ధారాళంగా ఉండే బహిరంగ ప్రదేశాల్లోనే వాహనాన్ని ఉంచాలి. ఇలాంటి ప్రాథమిక జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతుంటాయి.

# నివురుగప్పిన నిప్పులా కాంగ్రెస్

హైదరాబాద్, మార్చి 17, తెలంగాణ కాంగ్రెస్ లో అసంతృప్తి అనేది బయటపడకుండా ఉంది. అయితే ఎన్నికలు దగ్గర పడే సమయంలో అది మరింత బయటపడే అవకాశముందన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అప్పర్ హ్యాండ్ గానే ఉంది. ఢిల్లీ హైకమాండ్ వద్ద కూడా ఆయనకు తిరుగులేదు. ఎన్ని ప్రచారాలు జరిగినప్పటికీ రేవంత్ రెడ్డి విషయంలో ఢిల్లీ నాయకత్వం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంది. ఇటీవల రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై కూడా సీనియర్ నేతల్లో అసంతృప్తి ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.కానీ అది బయట పడేంత మాత్రం లేవన్నది వాస్తవం. ఎందుకంటే రేవంత్ రెడ్డిని ఎదిరించి ఇప్పుడు సాధించేదేమీ ఉండదని అందరికీ తెలుసు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు ఇక పార్టీ నుంచి సర్దేసుకుంటున్నప్పటికీ, చాలా మంది అసంతృప్తి నేతలు తమకు భవిష్యత్ లోనూ పదవులు రావన్న ఆందోళనలో ఉన్నారు. రేవంత్ రెడ్డి ఒంటిచేత్తో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారు. అందులో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ను పదేళ్ల పాటు ప్రజలు కాదన్నప్పటికీ రేవంత్ రెడ్డి వ్యూహాలు, అనుసరించిన విధానాలతోనే పార్టీ అధికారంలోకి వచ్చింది. అయినా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నేతగా చూసేందుకు కొందరు ఇష్టపడకపోవడంతోనే ఈ సమస్య ఉందని చెబుతున్నారు.అయితే అది కాంగ్రెస్ పార్టీ. ప్రజాస్వామ్యం పాళ్లు చాలా ఎక్కువ. ప్రాంతీయ పార్టీలు, జాతీయ పార్టీ అయిన బీజేపీ తరహా లాంటిది కాదు. ఎవరి లాబీయింగ్ వారికి ఉంటుంది. ఢిల్లీ స్థాయిలో అందరికీ సంబంధాలున్నాయి. అయితే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు సీనియర్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లాంటి వాళ్లు కూడా సమయం కోసం వేచి చూస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. అయితే సీనియర్ నేతలను కలుపుకుని వెళుతూనే తాను అనుకున్నది చేసుకుంటూ వెళుతుండటంతో ఇప్పటి వరకూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, అయితే ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్ నేతలు ఇక ఊరికే ఉండరని, చికాకు తెప్పించడం ఖాయమన్న కామెంట్స్ సొంత పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. మరి పదేళ్ల పాటు అధికారం తమదేనంటున్న రేవంత్ రెడ్డి నేతలను ఎలా కంట్రోల్ లో పెడతారో చూడాలి.

# మూసీ ప్రక్షాళన...
# రంగంలోకి నాలుగో కృష్ణుడు

హైదరాబాద్, మార్చి 17, హైదరాబాద్ నగరంలో మూసీ నదికి ఒక విచిత్రమైన చరిత్ర ఉంది. అదెలాగంటే.. ప్రతి ఎన్నికలకు ముందు మూసీ నది 'లండన్ థేమ్స్'లా మారిపోతుంది.. ఎన్నికలు అయిపోయాక మళ్ళీ యధావిధిగా 'మురికి కూపం'గా ప్రమోషన్ పొందుతుంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి గారి వంతు వచ్చింది. బాపూఘాట్ దగ్గర ఏకంగా గాంధీజీ విగ్రహాన్ని పెట్టేసి, మూసీని 'గాంధీ సరోవరం'గా మార్చేయాలని ప్లాన్ చేశారు. వింటేనే భలే ఉంది కదూ!కానీ అసలు సమస్య అంతా ఇక్కడే ఉంది. నదిని బాగు చేద్దామని రేవంత్ పీపీటీ ప్రెజెంటేషన్లు ఇస్తుంటే అవతలి వైపు విపక్షాలు 'సర్జికల్ స్ట్రైక్' అంటూ కత్తులు నూరుతున్నాయి.ప్రభుత్వం పక్కా ప్లాన్‌తో ఏడీబీ బ్యాంకు నుంచి అప్పు తెచ్చి, మూసీని సుందరీకరిస్తామని చెబుతుంటే.. విపక్షాలేమో "మా ఇల్లు కూల్చేస్తారా?" అంటూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. నిజానికి ఈ విల్లాలు, అపార్ట్‌మెంట్లు కట్టినప్పుడు ఆ గూగుల్ మ్యాప్స్ అప్పట్లో ఎక్కడికి వెళ్లాయో ఎవరికీ అర్థం కావడం లేదు.మూసీ ప్రక్షాళన అనేది పాతకాలపు సీరియల్ లాంటిది. చంద్రబాబు సమయంలో "నందనవనం" పేరుతో కాలువ కడితే.. అది వర్షానికి 'నీట' మునిగింది. వైఎస్ఆర్ హయాంలో "సేవ్ మూసీ" అంటూ రబ్బరు డ్యామ్ కడితే.. అది వరదకు కొట్టుకుపోయింది. కేసీఆర్ పాలనలో "రివర్ ఫ్రంట్" అని కార్పొరేషన్ పెట్టారు.. అది చివరికి రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. ఇప్పుడు రేవంత్ గారు "గాంధీ సరోవరం" అంటున్నారు. చరిత్ర పాఠాలు చదివితే.. "మూసీ ప్రక్షాళన" అంటేనే ఒక పెద్ద 'ప్రాజెక్టు అటకెక్కింపు' కార్యక్రమం అని అర్థమవుతోంది.అక్రమ కట్టడాల కూల్చివేత విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటే, పేదవాడి కన్నీరు.. అదే పెద్ద పెద్ద విల్లాల దగ్గర కొచ్చేసరికి 'సర్దుబాటు' రాజకీయాలు.. ఇదే కదా మన హైదరాబాద్ స్పెషాలిటీ! సర్కార్ ఏమో లండన్ కలను చూపిస్తుంటే.. నిర్వాసితులు మాత్రం 'మా గూడు మాకుండనివ్వండి' అని ప్రాధేయపడుతున్నారు.చివరికి మూసీ మారుతుందో లేదో తెలియదు కానీ, రాజకీయ పార్టీలకు మాత్రం మూసీ ఒక 'శాశ్వత ఆదాయ వనరు'గా 'నిరంతర విమర్శనాస్త్రం'గా మారిపోయింది. మొత్తానికి మూసీకి శుద్ధి ఎప్పుడు జరుగుతుందో కానీ, రాజకీయ నాయకులకు మాత్రం ఈ ఇష్యూతో ఎప్పుడూ 'పబ్లిసిటీ' పుష్కలంగా దొరుకుతోంది.

# ప్రైవేటు దవాఖానాలపై సర్కార్ నిఘా

వరంగల్, మార్చి 17, తెలంగాణలో ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత పారదర్శకం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం కింద ప్రతి హాస్పిటల్ తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి. సిద్దిపేట, హనుమకొండ జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ విధానం ద్వారా ఫేక్ డాక్టర్లు, అనధికారిక క్లినిక్‌లకు అడ్డుకట్ట వేస్తూ హాస్పిటల్ పూర్తి వివరాలను ప్రజలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు.తెలంగాణలో నకిలీ వైద్యులు ఎక్కువైపోయారు. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే దాదాపు 250 నకిలీ హాస్పిటల్స్ ఉన్నట్లు తేలింది. అర్హత లేకున్నా డాక్టర్లుగా చెలామణి అవుతూ.. కాసుల కోసం హాస్పిటల్స్ ఓపెన్ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు వైద్యారోగ్యశాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నకిలీ వైద్యానికి చెక్ పెడుతూ.. ఆన్‌లైన్‌లోనే ఆసుపత్రుల రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేసింది. ప్రైవేటు హాస్పిటల్ నడపాలంటే తప్పనిసరిగా అవి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని అమలు చేయాల్సి ఉంటుంది.ఇందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం జిల్లా వైద్యాధికారి ఆఫీసుకు వెళ్లాలనే నిబంధన ఉంది. ఈ విధానం వల్ల పలు ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాలు రిజిస్ట్రేషన్ చేసుకోకుండానే అనధికారికంగా ఆసుపత్రులను నడిపిస్తున్నారు. అటువంటి ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో ఇటీవల పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ఫిజియోథెరపీ కేంద్రాలు కూడా సీఈఏను పట్టించుకోవడంలేదని తెలిసింది. ఇక నుంచి ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా సర్కారు వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ సీఈఏ కోసం ప్రత్యేకంగా ఆన్‌లైన్ పోర్టల్‌ను తీసుకొచ్చింది. సిద్దిపేట, హనుమకొండ జిల్లాల్లో తాజాగా పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు.ఆసుపత్రి రిజిస్ట్రేషన్ కోసం కాలుష్య నియంత్రణ మండలి ధ్రువీకరణ పత్రం, బయోమెడికల్ వ్యర్థాల వివరాలు, ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతులు, పనిచేసే డాక్టర్లు, నర్సులు.. వారి అర్హత, అందిస్తున్న సేవలు.. వైద్య సేవల ధరలు, పడకల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేశాక జిల్లా వైద్యాధికారి పరిశీలించి కలెక్టర్‌కు ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పంపిస్తారు. కలెక్టర్ పరిశీలించి అనుమతికి అంగీకరిస్తేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.నల్గొండ, ప్రస్తుతం కొన్ని అలోపతి హాస్పిటళ్లలో నిబంధనలకు విరుద్ధంగా హోమియో డాక్టర్లు కూడా పనిచేస్తున్నారు.

ఆర్ఎంపీలు అర్హత లేకున్నా హాస్పిటల్స్ నడిపిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ కావడం వల్ల ఇకపై ఇలాంటి వాటికి కూడా అడ్డుకట్ట పడుతుందని అధికారులు అంటున్నారు. త్వరలోనే ప్రజలు కూడా ప్రైవేటు ఆసుపత్రులకు సంబంధించి సకల సమాచారం ఆన్‌లైన్‌లోనే చూసేలా పోర్టల్ అభివృద్ధి జరుగుతోందని చెబుతున్నారు.

## తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టు..
## ఏడాదిలోగా అందుబాటులోకి, చురుగ్గా పనులు

వరంగల్, మార్చి 17, వరంగల్ నగర ప్రజలకు గుడ్‌న్యూస్. త్వరలోనే మామునూరు ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రానుంది. ఎయిర్ కనెక్టివిటీ కోసం హైదరాబాద్ రావాల్సిన పని లేకుండా నగరం నుంచే రాకపోకలు సాగించొచ్చు. ఈ మేరకు ఎయిర్‌పోర్టు డీపీఆర్ సిద్ధం కాగా.. త్వరలోనే కేంద్రం ఆమోదముద్ర వేయనుంది. ఆ తర్వాత ఏడాదిలోగా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తు?న్నారు.తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఒక్కటే పౌరులకు సేవలందిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీ పెంచాలనే లక్ష్యంతో కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు ప్రతిపాదించారు. వరంగల్ మామునూరు, రామగుండం, పెద్దపల్లి, కొత్తగూడెంలలో కొత్తగా ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. ఇందులో వరంగల్ మామునూరు విమానాశ్రయం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఏడాదిలోగా అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్రస్తుతం ఈ ఎయిర్‌పోర్టు పనులు జరుగుతున్నాయి.ప్రస్తుతం ఈ ఎయిర్‌పోర్టు డీపీఆర్ సిద్ధంగా కాగా.. అది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కొద్ది రోజుల్లోనే డీపీఆర్‌కు ఆమోదం లభించే ఛాన్స్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఆపై ఏడాదిలో పనులు పూర్తి చేసి ఎయిర్‌పోర్టును అందుబాటులోకి తెచ్చేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రణాళికలు రెడీ చేస్తోంది. ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి పెద్ద పెద్ద విమానాలు ఈజీగా ల్యాండ్ అయ్యేలా రన్‌వేను మూడు కి.మీ.మేర పొడిగిస్తారు. ప్రయాణికుల టెర్మినల్, కార్గో సౌకర్యం, సెక్యూరిటీ వ్యవస్థలు, పార్కింగ్, అనుసంధాన మార్గాలు వంటివి ఎయిర్‌పోర్టులో నిర్మిస్తారు. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసింది. సుమారు 950 ఎకరాల భూమిని ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం కేటాయించారు. ఈ భూమికి అదనంగా మరో 253 ఎకరాలు సేకరించి ఎయిర్‌పోర్టు అథారిటీకి అప్పగించారు.మామునూరు ఎయిర్‌పోర్ట్ ప్రస్తుతం చిన్న ఎయిర్‌స్ట్రిప్‌గా ఉంది. దీన్ని పూర్తిస్థాయి కమర్షియల్ ఎయిర్‌పోర్ట్‌గా మార్చడంతో వరంగల్ ప్రాంతం అభివృద్ధిలో దూసుకెళ్లనుందని నిపుణులు చెబుతున్నారు. ఎయిర్ కనెక్టివిటీ కోసం హైదరాబాద్ నగరం వెళ్లాల్సిన లేకుండా ఇక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు చేరుకోవచ్చునని అంటున్నారు. పరిశ్రమలు, ఐటీ కంపెనీలు వరంగల్ నగరానికి క్యూ కడతాయని చెబుతున్నారు. టూరిజం పెరుగుతుందని.. రామప్ప ఆలయం, వేయిస్తంభాల గుడి, వరంగల్ కోట వంటి ప్రదేశాలు సందర్శించే విదేశీ పర్యాటకులు పెరుగుతారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మొదట చిన్న, మధ్యస్థాయి విమానాలతో రాకపోకలు ప్రారంభిస్తారని.. ఆ తర్వాత రోజుకు 1-2 విమానాలు రాకపోకలు సాగిస్తాయని అంటున్నారు. ప్రధానం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై వంటి నగరాలకు కనెక్టివిటీ పెరుగుతుందని చెబుతున్నారు.


## గిట్టుబాటులేక.. ఫ్రీగా టమాట...

మెదక్, మార్చి 17, మాట రేట్లు దారుణంగా పడిపోవడంతో.. ఓ రైతు కీలక నిర్ణయం తీసుకున్నాడు. టమాటా పంటను మార్కెట్‌కు తీసుకురాగా.. అక్కడ గిట్టుబాటు ధర లేకపోవడంతో.. అక్కడికి వచ్చిన ప్రజలకు ఉచితంగా తన టమాట పంటను మొత్తం పంచిపెట్టాడు. ఫ్రీగా టమాటలు ఇస్తున్నారనే విషయం తెలియడంతో స్థానికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. పండించిన పంటకు ధర లేకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరికొందరు రైతులు టమాటలను కోయకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు.ప్రస్తుతం టమాటకు ధర లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. భారీగా పెట్టుబడి పెట్టి టమాట పంటను పండించి.. కోసి మార్కెట్‌కు తీసుకువస్తే.. కనీసం రవాణా ఖర్చులు కూడా రావడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. వినియోగదారులకు మాత్రం టమాట అంత తక్కువ ధరకు దొరకడం లేదు. మధ్యలో ఉన్న దళారులే టమాటపై భారీగా లాభాలు పొందుతున్నారు. అటు రైతులు, ఇటు వినియోగదారులకు లాభాలు లేకుండా.. దళారులే కొట్టేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు.. టమాటను మార్కెట్‌కు తీసుకువచ్చి ధర లేక పారబోయడం, కనీసం మార్కెట్ ఖర్చులు కూడా రాకుండా బాధపడటం చూస్తూనే ఉన్నాం.ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ రైతు.. తాను పండించిన టమాట పంటను తీసుకుని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మార్కెట్‌కు వచ్చాడు. అయితే కిలో టమాటకు దళారులు కేవలం రూ.5 మాత్రమే చెల్లిస్తుండడంతో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కొత్తగూడలో సంత కావడంతో గూడూరు మండలం భూపతిపేట గ్రామానికి చెందిన ఒక రైతు ఆటోలో టమాటాలను తీసుకొచ్చాడు. అయితే టమాట పంటను కొనుగోలు చేసేందుకు అక్కడ వ్యాపారులు ఎవరూ ముందుకు రాలేదు.దీంతో తమ గ్రామం నుంచి అంతదూరం ఆటోలో టమాట పంటను తీసుకొచ్చిన ఆ రైతు.. మళ్లీ తిరిగి ఇంటికి తీసుకెళ్లలేక అక్కడే ఉచితంగా పంచిపెట్టాడు. తాను తీసుకొచ్చిన ఆటోలో టమాటాలను ఓపెన్ చేసి.. అక్కడికి వచ్చిన వారికి ఫ్రీగా ఇచ్చేశాడు. దీంతో ఫ్రీగా టమాటాలు వస్తుండటంతో స్థానికులు భారీగా ఎగబడ్డారు.ప్రస్తుతం మార్కెట్‌లో టమాటలకు ధర లేకపోవడంతో టమాట పండించిన రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పెట్టిన పెట్టుబడి పక్కన పెడితే.. కనీసం వాటిని తెంచడానికి అయిన కూలీల ఖర్చు, మార్కెట్‌కు తీసుకొచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని.. తమ చేతి నుంచే ఎదురు ఖర్చులు చేయాల్సి వస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టమాటకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు.మరికొందరు రైతులు టమాట పంట పండినా.. ధర లేకపోవడంతో.. వాటిని తెంపితే కూలీల ఖర్చు అవుతుందని.. వాటిని అమ్మినా ఆ ఖర్చులు కూడా రావని భావించి.. పొలాల్లోనే అలాగే వదిలేస్తున్నారు. మరికొందరు రైతులు పశువులకు మేతగా టమాటలను వేస్తున్నారు. ఇంకొందరు రైతులు.. తమ పొలాల్లోకి వచ్చి ఎవరైనా ఫ్రీగా కోసుకుని వెళ్లొచ్చని ఆఫర్లు ఇస్తున్నారు. వేలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి టమాట పంటను సాగుచేస్తే.. పంట చేతికి వచ్చిన తర్వాత రేటు దారుణంగా పడిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని వాపోతున్నారు.

# 25న గులాబీ కండువా కప్పుకోనున్న జీవన్ రెడ్డి !

కరీంనగర్, మార్చి 17, సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.. ఇక పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 4 దశాబ్దాలుగా హస్తం పార్టీలో ఉన్న జీవన్ రెడ్డి.. ఇక చేతికి గుడ్‌బై చెప్పి.. కారు ఎక్కనున్నట్లు సమాచారం. ఈనెల 25న గులాబీ కండువా కప్పుకునేందుకు జీవన్ రెడ్డి రెడీ అయినట్లు సంబంధిత వర్గాల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి.

దీనికి తోడు జీవన్ రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ ఫ్లెక్సీలు చించేయడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ మంత్రి, హస్తం పార్టీ సీనియర్ నేత టీ జీవన్ రెడ్డి .. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పరిణామాలతో తీవ్ర మనోవేదనకు గురైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అవమానాలు ఎదురవుతున్నాయని.. ఆయన బహిరంగంగా మీడియా ముందే వెల్లడించడం గమనార్హం. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.. గతంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరగా.. అప్పటి నుంచి జగిత్యాలలో వర్గపోరు మొదలైంది.అది కాస్తా ఇటీవలి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తారస్థాయికి చేరుకుంది. తమ వర్గం వారికి మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేసిన జీవన్ రెడ్డి.. తమ అనుచరులను ఇండిపెండెంట్లుగా పోటీ చేయించి.. గెలిపించుకుని తన సత్తా ఏంటో హైకమాండ్‌కు తెలియజేశారు. అయినప్పటికీ తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు తన అనుచరులతో జీవన్‌రెడ్డి చెప్పినట్లు సమచారం. ఈ నెల 25వ తేదీన బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరనున్నట్లు తెలుస్తోంది. గత 4 దశాబ్దాలుగా జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన జీవన్‌రెడ్డి.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా గెలిచారు. అయితే డాక్టర్ సంజయ్ కుమార్ రాకతో కాంగ్రెస్ పార్టీలో తనకు ప్రాధాన్యం లేనందునే పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఈనెల 25వ తేదీన జగిత్యాలలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి.. గులాబీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. జగిత్యాలలో ఉన్న జీవన్ రెడ్డి ఇంటి వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రోటోకాల్ ఫ్లెక్సీలను.. ఆయన అనుచరులు చించేయడం, తొలగించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆయన నివాసం ముందు, లోపల ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండాలు, అగ్రనాయకుల ఫోటోలతో కూడిన బ్యానర్లను కార్యకర్తలు తీసేశారు. కేవలం జీవన్ రెడ్డి మాత్రమే ఉన్న ఫోటోలు, ఫ్లెక్సీలను ఉంచుతున్నారు. తాను పార్టీకి ఎంత చేస్తున్నా దాన్ని అధిష్టానం గుర్తించకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన జీవన్ రెడ్డి.. ఇక కాంగ్రెస్ పార్టీతో బంధం తెంచుకోవడమే మేలు అని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తన అనుచరులతో సుదీర్ఘంగా మంతనాలు జరిపిన తర్వాతే.. పార్టీ మార్పుపై జీవన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.



40 ఏళ్ల అనుబంధం

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత సీనియర్ నేతగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్రవేసుకున్న మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా నిలిచిన ఆయన, ఇప్పుడు ఆ పార్టీకి చేయి ఇచ్చి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఈ పరిణామం జగిత్యాల జిల్లాలోనే కాకుండా ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. టీ. జీవన్ రెడ్డి అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే జీవన్ రెడ్డి అనే రీతిలో జగిత్యాల నియోజకవర్గంలో రాజకీయం సాగింది. అయితే, గత కొంత కాలంగా పార్టీ అంతర్గత పరిణామాలు ఆయనను తీవ్రంగా కలిచి వేస్తున్నాయి. ముఖ్యంగా రెండేళ్ల క్రితం బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ప్రస్తుత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో జీవన్ రెడ్డికి పొసగడం లేదు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన తనకు కాకుండా, పక్క పార్టీ నుంచి వచ్చిన వారికి అధిష్ఠానం ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సమయంలో టికెట్ల కేటాయింపు నుంచి చైర్‌పర్సన్ పదవి వరకు అన్ని నిర్ణయాల్లోనూ సంజయ్ కుమార్ వర్గానికి పెద్ద పీట వేశారని, దీని వల్ల జీవన్ రెడ్డికి పార్టీలో ప్రాధాన్య తగ్గుతూ వచ్చిందని ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తను కాదని సంజయ్ కుమార్‌కు నియోజకవర్గ పగ్గాలు అప్పగించడం, స్థానిక నిర్ణయాల్లో తన ప్రమేయం లేకుండా పోవడం ఆయనను తీవ్రంగా బాధించింది. తనకు, తనను నమ్ముకున్న అనుచరులకు పార్టీలో కనీస గౌరవం, ప్రాధాన్యత దక్కడం లేదని జీవన్ రెడ్డి భావిస్తున్నారు. సీనియర్ నేతా తన సలహాలను పక్కనపెట్టి, కొత్తగా వచ్చిన వారికి ప్రాముఖ్యత ఇవ్వడం ఆయనకు మింగుడుపడటం లేదు. ఈ క్రమంలోనే ఆయన తన సన్నిహితులు, ముఖ్య అనుచరులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. పార్టీలో మనకు గుర్తింపు లేనప్పుడు ఇక్కడ కొనసాగడం కంటే ప్రత్యామ్నాయం చూసుకోవడమే ఉత్తమం అనే అభిప్రాయానికి ఆయన వచ్చినట్టు సమాచారం. సోషల్ మీడియా ఖాతాల నుంచి కాంగ్రెస్ పేరును తొలగించడం, తన అనుచరుల సోషల్ మీడియా పోస్టులు పార్టీ మార్పును ధృవీకరిస్తున్నట్టు కనిపిస్తున్నాయి. అయినప్పటికీ బహిరంగంగా మాత్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు అని ఆయన కొంత సమయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ నెల 25న జగిత్యాలలో ఒక భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ వేదికపైనే ఆయన తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, వేలాది మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌తో టచ్‌లో ఉన్నారని సమాచారం. పార్టీలో ఆయనకు సముచిత స్థానం, తగిన గౌరవం ఇస్తామని బీఆర్ఎస్ అధిష్ఠానం నుంచి గట్టిగా హామీ లభించినట్టు తెలుస్తోంది.

జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత పార్టీని వీడటం కాంగ్రెస్‌కు పెద్ద షాక్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గంలో ఆయనకు పటిష్టమైన క్యాడర్ ఉంది.

ఆయన నిర్ణయం వల్ల కాంగ్రెస్ బలం తగ్గే అవకాశం ఉండగా, బీఆర్ఎస్‌కు ఇది ఉత్తర తెలంగాణలో పెద్ద బూస్ట్‌గా మారనుంది. జగిత్యాలలో బీఆర్ఎస్ బలం మళ్లీ పుంజుకోవడానికి జీవన్ రెడ్డి రాక ఒక వరంలా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అధికార పార్టీకి దొరికిన అస్త్రం...

రంగారెడ్డి, మార్చి 17, డ్రగ్స్ కేసు రాజకీయ పేలుళ్లకు కారణం అవుతోంది. ఏపీలో ఎంపీ మహేష్ ను పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని టీడీపీ ఆదేశించింది. వెంటనే చర్యలు తీసుకుంది. అయితే పైలట్ రోహిత్ రెడ్డి విషయంలో బీఆర్ఎస్ ఆలోచిస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ వెంటనే కేటీఆర్ ను టార్గెట్ చేసింది. ఆయనతో వైట్ చాలెంజ్ విసురుతోంది. కేటీఆర్ కూడా రివర్స్ చాలెంజ్ విసిరారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ ఇది హాట్ టాపిక్ అయ్యే అవకాశం ఉంది. గతంలోనూ డ్రగ్స్ అంశం రాజకీయంగా కీలకంగా మారింది. ఇప్పుడు మరోసారి అదే అంశం హాట్ టాపిక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొయినాబాద్ డ్రగ్స్ ఉదంతం కేవలం ఒక క్రైమ్ ఇన్సిడెంట్‌గా మిగిలిపోకుండా, తెలుగు రాష్ట్రాల్లో పెను రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో వెలుగులోకి వచ్చిన పేర్లు, ఆపై జరిగిన పరిణామాలు అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి కేంద్రబిందువుగా మారాయి. డ్రగ్స్ కేసును అస్త్రంగా చేసుకుని రాజకీయంగా పైచేయి సాధించేందుకు అటు ఏపీలోనూ, ఇటు తెలంగాణలోనూ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ కేసు ప్రకంపనలు రాగానే టీడీపీ అధిష్టానం అత్యంత వేగంగా స్పందించడం చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌ను పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది తప్పు ఎవరిదైనా సరే, క్రమశిక్షణ విషయంలో రాజీ పడబోం అనే సంకేతాలను ప్రజల్లోకి పంపడం ద్వారా ప్రభుత్వం నైతిక విజయాన్ని సాధించే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉన్న పార్టీగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ద్వారా విపక్షాల నోళ్లు నొక్కేయవచ్చని టీడీపీ భావిస్తోంది.తెలంగాణలో పరిస్థితి మరోలా ఉంది. ఫామ్‌హౌస్ పార్టీలో రోహిత్ రెడ్డి పేరు వినిపించడం బీఆర్ఎస్‌ను ఇరకాటంలోకి నెట్టింది. పార్టీకి కీలక నేత కావడంతో బీఆర్ఎస్ అధిష్టానం చర్యల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. గతంలోనూ పలుమార్లు డ్రగ్స్ ఇష్యూస్ బీఆర్ఎస్ నేతల చుట్టూ తిరిగినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రోహిత్ రెడ్డి విషయంలో వేచి చూసే ధోరణి అవలంబించడం వల్ల ప్రతిపక్షాలకు విమర్శలు చేసేందుకు అవకాశం ఇచ్చినట్లయింది. తెలంగాణ అధికార పార్టీ కాంగ్రెస్ ఈ అవకాశాన్ని అస్సలు వదులుకోవడం లేదు. గతంలో రేవంత్ రెడ్డి విసిరిన వైట్ ఛాలెంజ్ ను ఇప్పుడు మళ్ళీ తెరపైకి తెచ్చారు. కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ నేతలు డ్రగ్స్ టెస్టులకు సిద్ధమా అని సవాల్ విసురుతున్నారు. దీనికి ప్రతిగా కేటీఆర్ కూడా రివర్స్ ఛాలెంజ్ విసరడం, నాటి కేసుల ప్రస్తావన తీసుకురావడంతో రాజకీయం మరింత హీటెక్కింది. రాష్ట్రంలో డ్రగ్ ఫ్రీ తెలంగాణ నినాదాన్ని వినిపిస్తున్న కాంగ్రెస్, ఈ కేసు ద్వారా బీఆర్ఎస్ ముసుగు తొలగిస్తామన్నట్లుగా వ్యవహరిస్తోంది.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ డ్రగ్స్ ఇష్యూ ప్రధాన అస్త్రంగా మారే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధులు డ్రగ్స్ పార్టీల్లో పాల్గొనడం, అందులో గన్ కల్చర్ చోటుచేసుకోవడం వంటి అంశాలపై ప్రభుత్వం గట్టిగా నిలదీసేలా కనిపిస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వంటి వారు ప్రతి 90 రోజులకు ఒకసారి టెస్టులు చేయాలనే ప్రతిపాదనలు తేవడం ఈ చర్చను మరింత ముందుకు తీసుకెళ్లేలా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ అంశం రాజకీయంగా కీలకం కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో జరిగిన టాలీవుడ్ డ్రగ్స్ కేసు, కొకైన్ స్కామ్స్ ఎన్నికల సమయంలో ఎంతో ప్రభావం చూపాయి. ఇప్పుడు మొయినాబాద్ కేసు ద్వారా మరోసారి అదే తరహా సెన్సేషన్ మొదలైంది. ఇది కేవలం ఒక పార్టీకే పరిమితం కాకుండా, అందరి చుట్టూ తిరుగుతుండటంతో రాబోయే రోజుల్లో రాజకీయ సమీకరణలు ఏ మలుపు తిరుగుతాయోనన్న ఆసక్తి నెలకొం

# ఏసిబి వలలో మున్సిపల్ సర్వేయర్



తాడేపల్లిగూడెం లంచం తీసుకుంటూ మున్సిపల్ సర్వేయర్ ఏసీబీకి చిక్కాడు. ఈ నేపథ్యంలో × తాడేపల్లిగూడెం మున్సిపల్ సర్వేయర్ రౌతు రామకృష్ణ నివాసంలో ఏసీబీ తనిఖీలు జరిపింది. స్థలం సర్వే రిపోర్టుకు యజమాని వద్ద సర్వేయర్ రామకృష్ణ రూ.50 వేలు నగదు తీసుకుంటుండగా పట్టుకున్నారు. సర్వేయర్, సర్వే సిబ్బంది, కుటుంబ సభ్యులను విచారిస్తున్ఆనరు. మున్సిపల్ సర్వేయర్, ఇన్చార్జ్ డివిజనల్ సర్వేయర్గా పనిచేస్తున్న రామకృష్ణపై ఇప్పటికే పలు అవినీతి ఆరోపణలు వచ్చినట్లు సమాచారం.

# పోలీస్ వాహనాన్ని నడిపి.. సైకో వీరంగం



చిత్తూరు గంగవరం మండల కేంద్రంలో ఓ సైకో వీరంగం సృష్టించాడు. కర్ణాటకకు చెందిన రత్నాకర్ తన భార్యతో గొడవపడి దండపల్లి క్రాస్ వద్ద నిలిపి ఉంచిన పోలీస్ వాహనంలో దూరాడు. అనంతరం ఇష్టానుసారంగా నడిపి ఓ ఆటోను ఢీకొనడంతో డ్రైవర్ రెండు కాళ్లు విరిగిపోయాయి. తరువాత మరో కారును ఢీకొనడంతో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. అనంతరం వాహనాన్ని వదిలేసి పరుగులు తీసే క్రమంలో చెరువులో పడ్డాడు. దీంతో అగ్నిమాపక సిబ్బంది పట్టుకున్నారు.

# స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో డా శివ సంతోష్ కుమార్ కి బెస్ట్ ఓరల్ పేపర్ అవార్డు



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శివ సంతోష్ కుమార్ ఫిబ్రవరి 27 నుండి మార్చి 1వ తేది వరకు కమ్యూనిటీ మెడిసిన్ నేషనల్ కాన్ఫరెన్స్ నమో మెడికల్ కాలేజ్, దాద్రా నగర్ హవేలీ, డయ్యూ, డామన్ నందు బెస్ట్ ఓరల్ పేపర్ అవార్డు ను తీసుకున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గాతెలియజేశారు.5 సంవత్సరాల లోపు పిల్లలలో దోమతెర వాడకం గురించి రీసెర్చ్ స్టడీ ప్రజంట్ చేసి బెస్ట్ ఓరల్ పేపర్ అవార్డు (ఫ్యాకల్టీ కేటగిరీ లో) ను అందుకున్నారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ , కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా॥ నాగరాజ్ మరియు కమ్యూనిటీ మెడిసిన్ వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా? శివ సంతోష్ కుమార్ ను అభినందించారు

# అసెంబ్లీ లో బీజేపీ నిరసన



హైదరాబాద్ రైతన్నల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని చేపట్టిన బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మరియు బిజెపి నాయకులు డిమాండ్ చేసారుఉ. ఈమేరకు తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో నిరసనకు దిగారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలి. ఆగిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్రంలో పీఎం ఫసల్ బీమా యోజన అమలు చేసి తీరాలని అన్నారు.. అన్నదాతల కన్నీరు తుడిచేదాకా, వారికి దక్కాల్సిన హక్కులు సాధించేదాకా ఈ పోరాటం ఆగదని అన్నారు....

# 20 లక్షల ఉద్యోగాల కల్పమే ఏకైక లక్ష్యం మంత్రి లోకేష్



మంగళగిరి రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పమే మన ఏకైక లక్ష్యం కావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరి సమీపం చినకాకానిలోని మయూరి టెక్ పార్క్ భవనం ఐదో అంతస్తులో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు(ంఖఇఆః) నూతన కార్యాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ ఎమ్.అభిషిక్త్ కిషోర్, ఉన్నతాధికారులు ఎంటీ కృష్ణబాబు, సౌరభ్ గౌర్ పాల్గొన్నారు.

# మార్చి 19న మహతిలో ఉగాది సంబరాలు

టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ మరియు సంక్షేమ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు మార్చి 19న తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించబడనున్నాయి.ఈ కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో మంగళధ్వని నిర్వహించబడుతుంది. అనంతరం ఎస్వీ ఉన్నత వేద విద్యాధ్యయన సంస్థ పండితులు వేదపారాయణం చేస్తారు.ఉదయం 10.05 గంటలకు ప్రముఖ పండితులు పంచాంగ శ్రవణం చేపడుతారు. అటు తర్వాత కవి సమ్మేళనం జరుగుతుంది.అనంతరం డా. పూజారి వరలక్ష్మి భగవద్గీత అనుష్టానం, శ్రీ హేమ వేంకట నారాయణ భగవద్గీత అష్టావధానం నిర్వహిస్తారు. టీటీడీ ఉద్యోగుల పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.పలు పోటీల్లో గెలిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేస్తారు. చివరగా ఉగాది పచ్చడి ప్రసాదంగా పంపిణీ చేస్తారు.

# అక్రమ కేసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

**దాడి చేసిన వారిని వదిలి బాధితులపైనే కేసులా, పోలీసుల తీరుపై ఎంపీ గురుమూర్తి ఆగ్రహం**

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై కేసు నమోదు, వైసీపీ ప్రజాప్రతినిధుల అరెస్టు దుర్మార్గం**

**తిరుపతిలో వైసీపీ మహిళా నాయకుల అరెస్టు సిగ్గుచేటు**

**అందరం అండగా ఉంటాం, పార్టీ నుంచి న్యాయ సహాయం అందిస్తాం**

తిరుపతి, సూళ్లూరుపేట నియోజకవర్గాల పరిధిలో సోమవారం పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి ఢిల్లీ నుంచి స్పందించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీలో ఉన్న ఆయన ఈ ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలపై అధికార పార్టీకి చెందిన వ్యక్తులు దాడి చేయగా వారిని వదిలిపెట్టి, దాడిలో గాయపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలపైనే అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. చట్టాన్ని వక్రీకరించి రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించడం తగదన్నారు.అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామంలో ఇసుక అక్రమ రవాణా విషయమై ప్రశ్నించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై అక్రమ కేసు నమోదు చేయడం, మాజీ డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, గ్రామానికి చెందిన మరికొంత మంది నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం దుర్మార్గమని ఎంపీ గురుమూర్తి మండిపడ్డారు. పోలీసుల వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల మన్ననలు పొందేందుకు అక్రమ కేసులు బనాయించి వేధించే ఏ అధికారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.అన్యాయంగా నమోదు చేసిన అక్రమ కేసులను ఏ మాత్రం ఉపేక్షించబోమని, న్యాయస్థానాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నిజంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జరిగే సంఘటనల్లో బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతూ, రాజకీయ కక్ష సాధింపుల కోసం చట్టాన్ని దుర్వినియోగం చేయడం దురదృష్టకరమని ఎంపీ గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసుల్లో అరెస్టు అయిన వారికి పార్టీతోపాటు తామందరం అండగా ఉంటామని, పార్టీ న్యాయ విభాగం తరపున న్యాయ సహాయం అందిస్తామని, ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు.




# తిరువణ్ణామలైలో ఉచిత బస్సు సేవ ప్రారంభం




తిరువణ్ణామలై అన్నామలైయార్ ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో, 'గిరివలయం' (గిరి ప్రదక్షిణ) యాత్ర చేపట్టే భక్తుల సౌకర్యార్థం ఐదు ఉచిత బస్సు సేవలు ప్రారంభించబడ్డాయి. శాసనసభ ఉప సభాపతి కె. పిచ్చాండి, బస్సులను జెండా ఊపి ఈ సేవను లాంఛనంగా ప్రారంభించారు. ఈ బస్సులు ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు, రాజగోపురం, కేంద్ర బస్ స్టాండ్ మరియు యాత్రి నివాస్ సముదాయం నుండి నడుస్తాయని ఆలయ నిర్వహణ కమిటీ తెలిపింది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం సురక్షితం డాక్టర్ కె.కల్పన

పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం సురక్షితమని డాక్టర్ వైద్య అధికారి కల్పన అన్నారు.పత్తికొండ ప్రభుత్వ హాస్పటల్లో సరైన వైద్యం అందదు అనే ప్రచారం విమర్శలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ హాస్పిటల్లోనే సాధారణ కాన్పులు ప్రసవించిన జరుగుతున్నాయి వివరాల్లోకెళ్తే పందికోన గ్రామానికి చెందిన చాకలి గాయత్రి (భర్త: చాకలి రాజేష్) తన మొదటి ప్రసవంలో 3.7 కిలోల బరువున్న ఆరోగ్యవంతమైన బాబు బిడ్డకు జన్మనిచ్చారు.ఈ ప్రసవాన్ని డా. కల్పన విజయవంతంగా సాధారణ (నార్మల్) డెలివరీగా నిర్వహించారు. ప్రస్తుతం తల్లి మరియు శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు.గర్భిణులు ప్రతినెల వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఆకుకూరలు, పండ్లు, పౌష్టికా హారాన్ని తీసుకోవాలన్నారుఅనంతరం రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి హైరిస్క్ గర్భిణులను గుర్తించి సూచనలిచ్చారు. క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు వినియోగించాలని ప్రతినెల పరీక్షలు చేయించుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గర్భిణీలు సమీప ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.





## ఒంటిమిట్ట కోదండరాములవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను పరిశీలించిన కడప జిల్లా ఎస్పీషెల్కే నచికేత్ విశ్వనాథ్



బద్వేలు కడప జిల్లా ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల నేపథ్యంలో హెలిప్యాడ్, పార్కింగ్, కల్యాణవేదిక వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న ఒంటిమిట్ట కోదండరాములవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఒంటిమిట్టలో పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోదండ రామాలయం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, కల్యాణ వేదిక పరిసరాలను పరిశీలించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రాజంపేట ఏ.ఎస్.పీ రామనాథ్ హెగ్డే కు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా వాహనాలు వెళ్లేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలువురు వి.ఐ.పీ లు ఉత్సవాలకు హాజరు కానున్న నేపథ్యంలో తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. రాజంపేట ఏ.ఎస్.పీ రామనాథ్ హెగ్డే , ఒంటిమిట్ట సి.ఐ నరసింహ రాజు, సిబ్బంది పాల్గొన్నారు

# గ్యాస్ సరఫరా పై సీఎం చంద్రబాబు సమీక్ష




అమరావతి ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలో గ్యాస్ సరఫరా అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయి. మరికొన్ని మెట్రిక్ టన్నుల గ్యాస్ అందుబాటులోకి రాబోతోంది. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవు. ఆస్పత్రులకు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలి. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా, ప్రజలు ప్యానిక్ కాకుండా చర్యలు చేపట్టాలి.రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్స్ లభ్యత పెరిగేలా చూడాలి. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలి. రాష్ట్రంలో మరింతగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ విస్తరించే అంశంపై దృష్టి సారించాలి. ఏపీలోని కేజీ బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలి. సీఎన్జీ, పీఎన్జీల వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని అన్నారు.



# పూరి గుడిసెలు లేదా టెంట్ తరహా తాత్కాలిక ఆవాసాలు ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మార్చి 17 .: ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో పూరి గుడిసెలు ఉన్నవారు లేదా టెంట్ తరహా తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటుచేసుకున్న వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా రాష్ట్ర సర్కార్ సన్నాహాలు చేస్తున్నది. లేకపోతే కేంద్రం నుంచి నిధులు వచ్చే అవకాశం లేనందున పక్కా ఇల్లు లేనివారిని గుర్తించేందుకు సర్వే చేపట్టాలని నిర్ణయించింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 3.5లక్షల ఇండ్లు కేటాయించగా, అందులో 2.5లక్షల ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రానికి 1.3లక్షల పట్టణ ప్రాంత ఇండ్లు సహా మొత్తం 4.5లక్షల ఇండ్లు మంజూరు చేసింది. ఇందులో భాగంగా కేంద్రం పట్టణ ఇండ్లకు రూ.1.5లక్షలు, గ్రామీణ ఇండ్లకు రూ.72వేల చొప్పున మంజూరు చేస్తుంది. కేంద్ర మార్గదర్శకాల్లో ముఖ్యంగా పక్కా ఇల్లు లేనివారు, ఇంట్లో రిఫ్రిజిరేటర్, కారు, మోటరైజ్డ్ వ్యవసాయ యంత్రాలు, రూ.50వేల పరిమితి వరకు ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డు(కేసీసీ), ఇంట్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లేక ఆదాయపు పన్ను చెల్లించేవారు ఉంటే పీఎంఏవై పథకం కింద ఇల్లు పొందేందుకు అనర్హులు.ఈ క్రమంలో మంజూరైన ఇండ్లకు నిధులు సక్రమంగా విడుదల కావాలంటే పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్మించి ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన లబ్ధిదారుల జాబితాలో చాలావరకు పేర్లను కేంద్రం తొలగించడంతో రాష్ట్ర సర్కార్ పునరాలోచనలో పడింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఇండ్లు నిర్మాణంలో ఉన్న లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడంతో పాటు కొత్తగా లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పూర్తిగా నిరుపేదలను మాత్రమే గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను ఆదేశించింది.

# ఛాతిలో గన్‌తో కాల్చుకుని వ్యక్తి మృతి .. ఢిల్లీ వీడియో వైరల్



న్యూఢిల్లీ మార్చ్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఓ ఫ్రెండ్ వీడియో రికార్డ్ చేస్తుండగానే.. ఢిల్లీలోని ఓ వ్యక్తి గన్‌తో తన ఛాతిలో కాల్చుకున్నాడు. ప్రస్తుతం ఈ ఘటనకు చెందిన వీడియో వైరల్ అవుతోంది. వీడియో తీస్తున్న వ్యక్తికి.. తన మిత్రుడు ఏం చేస్తున్నాడో తెలియకుండా ఆ ఘటన జరిగిపోయింది. ఒళ్లు జలదరించే రీతిలో ఉన్న వీడియోలో.. ఓ వ్యక్తి పిస్తోల్‌లోని మ్యాగ్జిన్ లోడ్ చేశాడు. ఆ తర్వాత ఆ వెపన్‌ను తన ఛాతిలో పెట్టుకుని ట్రిగ్గర్ నొక్కాడు. మ్యాగ్జిన్‌లోకి ఎలా బుల్లెట్ పెట్టారో వీడియో తీస్తున్న వ్యక్తి చెప్పాడు. బటన్ క్లిక్ చేస్తే అది లోపలికి వెళుందని పేర్కొన్నాడు. చూడటానికి ఫిట్‌గా ఉన్న వ్యక్తి.. సైలెంట్‌గా గన్ తీసి తన ఛాతిలో కాల్చుకునే ప్రయత్నం చేస్తాడు.ఆ సమయంలో వీడియో తీస్తున్న వ్యక్తి ఫైరింగ్ చేయవద్దు అంటాడు. కానీ కొన్ని క్షణాల తర్వాత ఆ వ్యక్తి గన్‌ను ఛాతిలో ఎడమవైపు పెట్టుకుని కెమెరాకు స్మైల్ ఇస్తూ ట్రిగ్గర్‌ను సడెన్‌గా నొక్కేస్తాడు. అతని శరీరం నుంచి రక్తం చిందే మూమెంట్ కూడా వీడియోకు చిక్కింది.గన్‌తో కాల్చుకున్న వ్యక్తిని పవన్‌గా గుర్తించారు. న్యూ అశోక్ నగర్‌లో ఈ ఘటన జరిగింది. ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆ వ్యక్తి మరణించినట్లు తేల్చారు. వీడియోలో ఉన్న పిస్తోల్‌కు లైసెన్స్ ఉంది. ఆ వీడియో తీస్తున్న వ్యక్తిదే ఆ పిస్తోల్. ఈ ఘటనకు చెందిన దర్యాప్తు చేపడుతున్నారు.

# జేడియు పార్టీ బిగ్ షాక్.. సీనియర్ నాయకుడు కె.సి. త్యాగి పార్టీకి గుడ్ బై



పాట్నా మార్చ్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జనతా దళ్ యునైటెడ్ (జీఋఖ) పార్టీ బిగ్ షాక్ తగిలింది. మంగళవారం (మార్చి 17న) సీనియర్ నాయకుడు కె.సి. త్యాగి పార్టీకి గుడ్ బై చెప్పారు. అధినేత నితీష్ కుమార్ రాజ్యసభ ఎన్నికల్లో విజయం సాధించిన మరుసటి రోజే త్యాగి పార్టీని వీడడంతో పార్టీలో కలకలం రేపుతోంది. జేడీయూ నుంచి బయటకు వచ్చిన త్యాగి.. వేరే పార్టీలో చేరతారా లేక సొంత పార్టీని ఏర్పాటు చేస్తారా? అనే విషయమై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి.

# పేద మహిళ వైద్యానికి వెస్సో రూ.44,000 ల ఆర్థిక సహాయం




హైదరాబాద్ మార్చ్ 17;బ్రెస్ట్ క్యాన్సర్ తో బాదపడుతున్న పేద మహిళ వైద్యానికి వెస్సో రూ.44,000 ల ఆర్థిక సహాయంపాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాసి తాటికొండ అనంతలక్ష్మి(50) కి జూలై 2025 లో బ్రెస్ట్ క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆమె బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే ఆమెకు కీమోథెరపీ చికిత్స అనంతరం శస్త్రచికిత్స కూడా జరిగింది. ప్రభుత్వ పథకం ద్వారా ప్రధాన చికిత్స జరుగుతున్నప్పటికీ, ఇప్పటివరకు మందులు, ప్రయాణం మరియు ఇతర ఖర్చుల కోసం సుమారు ?50,000/- ఆమె కుటుంబం ఖర్చు చేసింది. ఆమె భర్త రోజువారీ కూలీ పొందే కార్పెంటర్. వారి కుటుంబం ఆర్థికంగా చాలా బలహీన స్థితిలో ఉంది. వారికి వివాహమైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే వారు కూడా ఆర్థికంగా స్థిరంగా లేని పరిస్థితిలో ఉన్నారు. బంధు మిత్రుల ద్వారా వెస్సో గురించి తెలుసుకొని చికిత్స కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందించమని అనంతలక్ష్మి వెస్సో ను అభ్యర్థించారు. గౌరవ దాతల సహకారంతో వెస్సో ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ బంగారు శ్రీనివాస్ బసవతారకం హాస్పిటల్ లో అనంతలక్ష్మి కి 44,004 రూపాయల చెక్ అందజేశారు.

# స్కాలర్షిప్స్ విద్యార్థుల భిక్ష కాదు హక్కు- ఏబివిపి సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ

## పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్ మార్చ్ 17 ; అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) సికింద్రాబాద్ జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గారు మాట్లాడుతూ రాష్ట్ర




ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యారంగానికి కనీసం 15శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్లో కేటాయించాలని కోరారు. విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా కమీషన్ నివేదికను తిరస్కరించాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫార్మా కళాశాలలలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేసారు.విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడంతో విద్యారంగానికి సంబంధించిన




అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే విద్యాశాఖమంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గౌతమ్,బేగంపేట్ టౌన్ సెక్రటరీ పవన్,పీజీ కాలేజీ ప్రెసిడెంట్ అభి, సెక్రటరీ పుండలీక్,శివరాజ్, వెంకట్,రమన్, చెన్నాయ, ఫారహన్ నాయకులు పాల్గొన్నారు.

# భూమన కరుణాకర్ రెడ్డిని తిరుపతిలో తిరగనివ్వం

తిరుపతి భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి ప్రజలకు హానికరం..ప్రమాదకరమని తిరుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు ఓంకార్ అన్నారు. తిరుమల పవిత్రతను, తిరుపతి ప్రశాంతతను దెబ్బతీసేలా భూమన ప్రవర్తిస్తున్నాడు. భూమనను తిరుపతిలో తిరగనివ్వం. భూమన కరుణాకర్ రెడ్డిని తిరుపతి నుంచి తరిమికొడతామని అన్నారు.వైసిపి హయాంలో టిటిడి స్థానిక ఆలయాల్లో బంగారు తాపడాల పేరుతో బంగారాన్ని దోచేశారు. పరకామణిలో దొంగ దగ్గరే దొంగతనం చేసిన గజదొంగ భూమన. నీతి వ్యాఖ్యలు చెప్పడం మానుకో అని అన్నారుజశివకామేశ్వరి పీఠం పీఠాధిపతి శివానందస్వామి, మాట్లాడుతూ భూమన నాస్తికుడు. నీ కుమార్తె వివాహాన్ని ఏ సాంప్రదాయంలో చేశావు భూమన. శ్రీవారిని నల్లరాయి అని సంభోధించలేదా..? కరుణాకర్ రెడ్డి కాదు కన్నింగ్ రెడ్డని అన్నారు.

# స్పీకర్ గారు...మజ్లిస్ నేతల "వందేమాతరం" ఉల్లంఘనపై చర్యలేవి?

## ప్రశ్నించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన మజ్లిస్ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్



హైదరాబాద్ మార్చ్ 17 స్పీకర్ గారు...మజ్లిస్ నేతల "వందేమాతరం" ఉల్లంఘనపై చర్యలేవి?అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణా రాష్ట్ర స్పెకర్ ను ప్రశ్నించారు.రాజ్యాంగబద్ద పదవిలో ఉన్నారనే విషయం మర్చిపోయారా?వందేమాతరం గేయం ఆలపించేటప్పుడు తప్పనిసరిగా సభ్యులంతా లేచి నిలబడి గౌరవించాలనే సంగతి తెలియదా?పవిత్రమైన అసెంబ్లీ వేదికగా మజ్లిస్ నేతలు వందేమాతరం గేయాన్ని అవమానిస్తే ప్రేక్షక పాత్ర వహించడమేంటి?రాజ్యాంగ పరిరక్షకులైన గవర్నర్, స్పీకర్, మండలి ఛైర్మన్ సాక్షిగా మజ్లిస్ నేతలు "వందేమాతరం" గేయాన్ని అవమానించినా మీకు పట్టదా?రాష్ట్రపతి, గవర్నర్ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం తప్పనిసరి చేస్తూ 2026లోనే కేంద్రం ఉత్తర్వులిచ్చిన విషయం మర్చిపోయారా?వందేమాతరం గేయ ఆలాపాన సమయంలో అసెంబ్లీ నుండి వాకౌట్ చేసిన మజ్లిస్ నేతలకు ఇంతవరకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదు?కాంగ్రెస్ పార్టీకి మజ్లిస్ దోస్త్ కాబట్టి నోటీసులివ్వడానికి భయపడుతున్నారా?ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పీకర్ గారు ఇచ్చిన తీర్పుతో శాసన వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సడలిందిస్పీకర్ సాక్షిగా నిండు సభలోనే మజ్లిస్ ఎమ్మెల్యేలు వందేమాతరం అవమానించినా చర్యలు తీసుకోవడం లేదంటే ఏమనుకోవాలి?సీఎం రేవంత్ రెడ్డి గారు...మజ్లిస్ నేతలు "వందేమాతరం"ను అవమానిస్తున్నప్పుడు మీతోసహా మంత్రులంతా సభలోనే ఉన్నారు కదా?సభ నియమ నిబంధనలను, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత మీకు లేదా?మీ నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని రోజు చేతిలో పట్టుకుని తిరుగుతున్నారు కదా? కి అనుగుణంగా ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలనే సోయి మీ ప్రభుత్వానికి లేదా? రాష్ట్రంలో మొట్టమొదటి రాజ్యాంగ పరిరక్షుడైన గవర్నర్ గారి సమక్షంలోనే ఉల్లంఘన జరిగినా చర్యలు తీసుకోకపోతే ప్రజల్లోకి ఏ సందేశాలు పంపుతున్నారు?కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన మజ్లిస్ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలకు ఆదేశించండని విజ్ఞప్తి చేసారు.

# భవన్ న్యూ సైన్స్ కళాశాలలో ఘనంగా భాషా ఉత్సవ్ మరియు గ్రంథాలయ ఉత్సవం




హైదరాబాద్ మార్చ్ 17 నారాయణగూడలోని భవన్ న్యూ సైన్స్ కళాశాల, మంగళవారం భాషా ఉత్సవ్ మరియు గ్రంథాలయ ఉత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా ఘనంగా జరుపుకుంది. భాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించడం మరియు విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భవన్ న్యూ సైన్స్ కళాశాల, నారాయణగూడ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భవన్ న్యూ సైన్స్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎస్. జై కిషన్ మరియు సలహాదారు డాక్టర్ అశోక్ యాస్కీ పాల్గొన్నారు. వారు సభను ఉద్దేశించి ప్రసంగించి, తమ విలువైన ఆలోచనలను పంచుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణారావు, భాషలను సంస్కృతి మరియు విద్యలో ఒక అంతర్భాగంగా పరిరక్షించడం మరియు ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఛైర్మన్ డాక్టర్ ఎస్. జై కిషన్, భాషల ప్రాముఖ్యతతో పాటు, జ్ఞానానికి మరియు స్ఫూర్తికి కేంద్రాలుగా గ్రంథాలయాల పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, వ్యక్తుల జీవితాలను తీర్చిదిద్దడంలో భాష మరియు పుస్తకాలు రెండూ కీలక పాత్ర పోషిస్తాయని నొక్కి చెప్పారు. సలహాదారు డా. అశోక్ యాస్కీ విద్యార్థులను పఠనాసక్తిని పెంపొందించుకోవాలని, మేధోపరమైన మరియు సృజనాత్మక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు విజయవంతంగా నిర్వహించారు. నిర్వాహక కమిటీ సభ్యులు---తెలుగు అధ్యాపకురాలు పి. ఇందుమతి, హిందీ అధ్యాపకురాలు కె. శాలిని, ఆంగ్ల అధ్యాపకురాలు వి. మమత; మరియు గ్రంథాలయం నుండి ఎన్. మాధవి---ఈ కార్యక్రమం సజావుగా, విజయవంతంగా జరగడానికి గణనీయంగా తోడ్పడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ రకాల సాహిత్య కార్యకలాపాలు, భాషా ఆధారిత ప్రదర్శనలు మరియు పుస్తక ప్రదర్శనలు జరిగాయి. విద్యార్థులు మరియు అధ్యాపకుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించడానికి ఎంతగానో దోహదపడింది.ఈ వేడుక విద్యార్థులలో భాషలు మరియు సాహిత్యం పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా, పఠనాన్ని జీవితాంతం ఒక అలవాటుగా కొనసాగించాల్సిన ప్రాముఖ్యతను తెలిపారు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17 :**



ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ తో కలిసి సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వెంకట్రావుపేట,దౌడపల్లి, చందారం గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పట్టాలని,ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.గృహాలు, వ్యాపార సముదాయాల వద్ద చెత్తను రోడ్లపై,మురుగు కాలువలలో వేయకూడదని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని,నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ పథకం నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రానున్న వేసవిలో ప్రజలకు నిరంతరంగా నీటిని అందించే విధంగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అక్షయ పాత్ర 5 బిలియన్ భోజనం సేవ







న్యూ ఢిల్లీ, మార్చి 17, 2026: The Akshaya Patra Foundation తన 25 ఏళ్ల సేవా ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటూ 5 బిలియన్ భోజనాల మైలురాయిని న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో స్మరించుకుంది. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి శ్రీమతి Droupadi Murmu ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి Dharmendra Pradhan గౌరవ అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం అక్షయ పాత్ర స్థాపకుడు మరియు చైర్మన్ Madhu Pandit Dasa, వైస్ చైర్మన్ Chanchalapathi Dasa, అలాగే తెలంగాణ అధ్యక్షుడు Satya Gaura Chandra Dasa సమక్షంలో జరిగింది. రాష్ట్రపతితో కలిసి వారు ఈ వేడుకలో పాల్గొన్నారు.

"వికసిత భారత్ కోసం సుపోషిత మరియు సుశిక్షిత భారత్" అనే అంశంతో జరిగిన ఈ వేడుకలో ట్రస్టీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రముఖులు, ప్రజా విధాన నిపుణులు, దాతలు, భాగస్వాములు మరియు ఇతర కీలక వ్యక్తులు పాల్గొన్నారు. అక్షయ పాత్ర పథకం లబ్ధిదారులైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి గారు పిల్లలకు బహుమతులు అందజేసి, భోజనం వడ్డించారు.

భారత ప్రభుత్వ ప్రధాన పథకం పీఎం పోషణ్‌లో అమలు భాగస్వామిగా అక్షయ పాత్ర దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పిల్లలకు తాజా, పోషకాహార భోజనాన్ని అందిస్తోంది. ప్రస్తుతం 16 రాష్ట్రాలు మరియు 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 78 కేంద్రాల ద్వారా రోజుకు 23.5 లక్షల మంది పిల్లలకు భోజనం అందిస్తూ, 2030 నాటికి రోజుకు 30 లక్షల మంది పిల్లలకు సేవలను విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం తెలంగాణలో అక్షయ పాత్ర 5 కేంద్రీకృత వంటశాలల ద్వారా రోజుకు సుమారు 2.5 లక్షల మంది విద్యార్థులకు పోషకాహార భోజనం అందిస్తోంది.

రాష్ట్రపతి సందేశం

ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ, "విద్యా లక్ష్యాల పురోగతికి తోడ్పడుతూ 500 కోట్ల భోజనాలను అందించడం అక్షయ పాత్ర ఫౌండేషన్ సాధించిన విశేషమైన విజయంగా నిలిచింది. ఈ కార్యక్రమం థీమ్ 'సుపోషిత మరియు సుశిక్షిత భారతదేశం నుండి వికసిత భారతదేశం వరకు' అనే భావన, 2047 నాటికి 'వికసిత్ భారత్' నిర్మాణం కోసం పోషిత మరియు విద్యావంతమైన సమాజం ప్రాముఖ్యతను తెలియజేస్తోంది.

మన పిల్లలకు సురక్షితమైన మరియు ప్రకాశవంతమైన భవిష్యత్తు కల్పించడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, మనందరి సమిష్టి బాధ్యత. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సామాజిక సంస్థలు, కార్పొరేట్ రంగం మరియు సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేసినప్పుడు మాత్రమే రాబోయే తరాలకు బలమైన పునాది ఏర్పడుతుంది. ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మంచి ఆరోగ్యం మరియు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం అందేలా చూడాలి. ఇవే పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాది.

విద్య వ్యక్తి జీవితంలో లభించే అవకాశాలను నిర్ణయించే సాధనం మరియు వారి విజయానికి మార్గం చూపిస్తుంది. ఇది మార్పు మరియు సాధికారతకు ప్రభావవంతమైన మాధ్యమంగా పనిచేస్తుంది. పిల్లలు పాఠశాలకు హాజరవడం ప్రారంభించిన క్షణం నుంచే సాధికారత మరియు సామర్థ్య నిర్మాణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. పాఠశాల పిల్లలకు దైనందిన జీవితంలోని సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే నైపుణ్యాలు మరియు అనుభవాలను అందించి, బాధ్యతాయుతమైన, చైతన్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దుతుంది. గత 25 ఏళ్లుగా పాఠశాలలకు మధ్యాహ్న భోజనాలను అందిస్తూ పిల్లలలో పోషకాహార లోప సమస్యను పరిష్కరించడంలో మరియు విద్యను ప్రోత్సహించడంలో నిరంతరం పనిచేస్తున్న అక్షయ పాత్ర ఫౌండేషన్‌ను ఆమె అభినందించారు.

మన దేశ భవిష్యత్తు అయిన పిల్లలకు పౌష్టికాహారం మరియు నాణ్యమైన విద్య సులభంగా అందుబాటులో ఉండటం అత్యంత అవసరం. గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు తగిన పోషణ మరియు మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు భారత ప్రభుత్వం అనేక ముఖ్యమైన కార్యక్రమాలను ప్రారంభించింది. PM POSHAN కింద అమలు చేస్తున్న పాఠశాల భోజన పథకం తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపేందుకు ఒక ముఖ్యమైన ప్రేరణగా నిలిచింది. అనేక అధ్యయనాలు ఈ పథకం ఫలితంగా విద్యార్థుల నమోదు, హాజరు మరియు కొనసాగింపులో పెరుగుదల చోటుచేసుకున్నట్లు నిరూపిస్తున్నాయి. అలాగే వారి అభ్యాస సామర్థ్యాలు మరియు విద్యా ప్రతిభలో గణనీయమైన మెరుగుదల కూడా కనిపించింది. 2030 నాటికి ప్రతి పిల్లవాడికి నాణ్యమైన మరియు సమగ్ర విద్యను అందించడమే లక్ష్యంగా ఉన్న 'సమగ్ర శిక్షా అభియాన్' లక్ష్యాలను సాధించడంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ ముఖ్య పాత్ర పోషిస్తున్నందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

పిల్లలు కేవలం ఉచిత భోజన పథకం లబ్ధిదారులు మాత్రమే కాదు. వారు దేశ భవిష్యత్తును నిర్మించే శిల్పులు. వారికి అందుతున్న పౌష్టికాహారం మన దేశ మానవ వనరులపై పెట్టుబడిగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన మరియు ఉత్సాహభరితమైన పిల్లలు భవిష్యత్తులో భారతదేశానికి శ్రామిక శక్తిగా మారి, 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధనలో కీలక పాత్ర పోషిస్తారు."

కేంద్ర మంత్రి వ్యాఖ్యలు

కేంద్ర విద్యాశాఖ మంత్రి Dharmendra Pradhan మాట్లాడుతూ, "శ్రీల ప్రభుపాదుల ప్రేరణతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం నేడు దేశవ్యాప్త ఉద్యమంగా మారింది. 16 రాష్ట్రాల్లో 25 వేలకుపైగా పాఠశాలల్లో 23.5 లక్షల మంది పిల్లలకు రోజూ పోషకాహారం అందించడం గొప్ప విషయం. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అన్నారు.

మధు పండిత దాస సందేశం

Madhu Pandit Dasa మాట్లాడుతూ, "రాష్ట్రపతి సమక్షంలో ఈ మైలురాయిని జరుపుకోవడం గర్వకారణం. ఎవ్వరూ ఆకలితో ఉండకూడదనే శ్రీల ప్రభుపాదుల దృష్టిని సాకారం చేయడంలో మేము కట్టుబడి ఉన్నాము. ఈ కార్యక్రమం మా సేవలను మరింత విస్తరించడానికి ప్రేరణనిచ్చింది" అని తెలిపారు.



చంచలపతి దాస గారి అభిప్రాయం

Chanchalapathi Dasa మాట్లాడుతూ, "25 ఏళ్ల ప్రయాణంలో 5 బిలియన్ భోజనాల మైలురాయిని చేరుకోవడం ఆనందదాయకం. ప్రభుత్వాలు, దాతలు, భాగస్వాముల సహకారంతో ఈ సేవలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో మరింత మంది పిల్లలకు పోషకాహారం మరియు విద్య అందించేందుకు కృషి చేస్తాము" అని తెలిపారు.

అక్షయ పాత్ర ప్రయాణం -- 5 బిలియన్ భోజనాల వరకు

25 సంవత్సరాల క్రితం 'ఎవరూ ఆకలితో చదువును కోల్పోకూడదు' అనే లక్ష్యంతో అక్షయ పాత్ర ప్రారంభమైంది. బెంగళూరులో ప్రారంభమైన ఈ సేవ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించి, ప్రపంచంలోనే అతిపెద్ద పాఠశాల భోజన కార్యక్రమంగా గుర్తింపు పొందింది.

2012లో 1 బిలియన్ భోజనం, 2016లో 2 బిలియన్, 2019లో 3 బిలియన్, 2024లో 4 బిలియన్ భోజనాల మైలురాళ్లను చేరుకుంది. నేడు రాష్ట్రపతి చేతుల మీదుగా 5 బిలియన్ భోజనం అందించబడింది.

అక్షయ పాత్ర గురించి

The Akshaya Patra Foundation ఒక లాభాపేక్షలేని సంస్థగా, పీఎం పోషణ్ పథకంలో భాగస్వామిగా పనిచేస్తోంది. ప్రభుత్వం, సంస్థలు, దాతల సహకారంతో ప్రజా–ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో పనిచేస్తూ, పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహార భోజనం అందిస్తోంది.

2000లో స్థాపించబడిన ఈ సంస్థ, విద్యార్థుల నమోదు, హాజరు, విద్యా ఫలితాలు మరియు పోషక స్థాయిలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆధునిక సాంకేతికతతో నడిచే భారీ వంటశాలల ద్వారా ప్రతిరోజూ లక్షలాది పిల్లలకు భోజనం అందిస్తోంది.

## దోమల నిర్మూలన కార్యక్రమాలు మరింత వేగవంతం చేయాలి: జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్

**హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలి.**

**జూబ్లీహిల్స్ సర్కిల్‌లో ఆకస్మిక పర్యటన**

**క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య, వెక్టర్ కంట్రోల్ కార్యక్రమాల తనిఖీ**





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మార్చి 17, 2026:దోమల నిర్మూలన కార్యక్రమాలు మరింత వేగవంతం చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రభావవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు.

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా జూబ్లీ హిల్స్ సర్కిల్ లో ఆయన అదనపు కమిషనర్ రవి కిరణ్, జోనల్ కమిషనర్ ప్రియాంక అల తో కలిసిఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు.

ఆకస్మిక తనిఖీలో భాగంగా ఫిల్మ్ నగర్ (గూదీచీ--+పూ పాయింట్) వద్ద సానిటేషన్ బృందాలతో కలిసి డోర్ టు డోర్ చెత్త సేకరణ (గాూూ) ను పరిశీలించారు. లోటస్ పాండ్ వద్ద వెక్టర్ కంట్రోల్ చర్యలను సమీక్షించారు. రోడ్ నం. 25లో కొనసాగుతున్న ఇంజినీరింగ్ పనులను తనిఖీ చేశారు. జేవీఆర్ పార్క్‌లో వెక్టర్ కంట్రోల్ కార్యక్రమాలను పరిశీలించగా, దేవరకొండ బస్తీలో జివిపి పాయింట్ నిర్మూలన పనులను తనిఖీ చేశారు.పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించడం, వెక్టర్ కంట్రోల్ చర్యలను మరింత బలోపేతం చేయడం, ఇంజినీరింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

నగరంలో పరిశుభ్రతను కాపాడటంతో పాటు ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** ఎస్సీ అభివృద్ధి శాఖ చైర్మన్ నగర ప్రీతం ని ఆయన ఛాంబర్లో గోషామహల్ నియోజకవర్గం ఎగ్జిబిషన్ గ్రౌండ్ మరియూ జంభాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంద్రాయి శ్రీనివాస్ దాసరి రాజ్ కుమార్ లు కలిసి డివిజన్ లో ఉన్న ఎస్‌సీనిరుధ్యోగుల గురించి మాట్లాడడం జరిగింది

# శివపురి కాలనీలో మీ సమస్య -- మా బాధ్యత: బీఆర్ఎస్ పార్టీ పర్యటన







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 17 మార్చి 2026**మణికొండ పరిధిలోని శివపురి కాలనీలో మీ సమస్య -- మా బాధ్య కార్యక్రమంలో భాగంగా బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వెల్లడించిన ప్రధాన సమస్యలు:

సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలు:

సీసీ రోడ్లు నిర్మాణ సమయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సరైన రక్షణ కల్పించకపోవడంతో ఎలుకలు పక్కలలో తవ్వి మాన్హోల్స్‌లో మట్టి చేరి తరచూ డ్రైనేజీ మురుగు బయటకు పొర్లిపోతుంది.

ఓపెన్ స్పేస్ మరియు కమ్యూనిటీ హాల్ సమస్య:

లే అవుట్‌లో స్పష్టంగా గుర్తించిన ఓపెన్ స్పేస్ ఉన్నప్పటికీ, గత మున్సిపాలిటీ గానీ ప్రస్తుత సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గానీ అట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకోలేదు. స్థానిక ప్రజలు చాలా కాలంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం డిమాండ్ చేస్తున్నారు. కావున వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## విద్యుత్ సమస్యలు:

రోడ్ నం. 2 జె వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను అప్‌గ్రేడ్ చేయాలి. గణేష్ మండపం వద్ద రెండు రోడ్ల మధ్య ఓవర్‌హెడ్ కేబుల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది. అట్లాగే ములమలుపులో ఉన్న ట్రాన్సురూముల వలన ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నవని, వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

పరిశుభ్రత లోపం మరియు నాళా సమస్య:

క్రిస్టియన్ సమాధి స్థలంలో పూర్తిగా పరిశుభ్రత లేకపోవడం గమనించ బడింది. అలాగే శివపురి కాలనీ లోని బుల్కాపూర్ నాళా చెత్తతో నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.

ఆర్టీఏ కార్యాలయం వల్ల ట్రాఫిక్ సమస్య:

శివపురి కాలనీ సమీపంలో ఉన్న ఆర్టీఏ కార్యాలయం వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా మహిళలు, పిల్లలు రహదారిపై ప్రయాణించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ఆర్టీఏ కార్యాలయాన్ని నివాస ప్రాంతం నుంచి ఇతర అనుకూల ప్రదేశానికి తరలించాలని బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పై అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జై రామ్, భాను చందర్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మంజు, దేవి ప్రియలు డిమాండ్ చేస్తోన్నారు.

## ప్రమాదవత్తు ఇల్లు దగ్ధం అయినా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ములుగు నియోజకవర్గ BRS పార్టీ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి గారు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 17 03 2026**ములుగు జిల్లా వాజేడు మండలం మోరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని బొల్లారం గ్రామంలో నిన్న రాత్రి ప్రమాద వత్తు శాతం ఇల్లు దగ్ధం అయినా నిరుపేద గిరిజన మహిళ అయిన బాడిశ రాధ గారిని పరామర్శించి నిత్యావసర సరుకులు 25 kg ల బియ్యం అందించి 3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు ప్రభుత్వం కూడా తక్షణమే ఐటిడిఏ ద్వారా TRF ఫండ్ తక్షణమే అందించాలి అని అలాగే వారికి ఇందిరమ్మ ఇళ్లు తక్షణమే కేటాయించి తక్షణ సాయం అందించాలి అని డిమాండ్ చేశారు అధైర్య పడొద్దు బి ఆర్ ఎస్ పార్టీ వారికి ఎల్ల వేళల అండగా ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మోరుమూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పూసం నరేష్ కుమార్ జిల్లా నాయకులు మంచర్ల నాగేశ్వరరావు బట్ట నాగేంద్ర మాజీ వార్డుమెంబర్లు బోదేబోయిన మోహన్ రావు కాంతి విజయ్ నాయకులు శ్యామల వీరయ్య చందా లక్ష్మయ్య యువకులు బట్టి విజయ్

## 2BHK కాలనీల్లో 992 వాణిజ్య సముదాయాల వేలం విక్రయానికి సన్నాహాలు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 17:**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో 16 2దీఎఖ కాలనీ లలోని 992 వాణిజ్య సముదాయములను వేలం పద్ధతిలో విక్రయించడానికి మార్చి నెలాఖరు వరకు తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జరిగిన సమావేశంలో డిప్యూటీ కమిషనర్స్, కాప్రా, నాచారం, దుండిగల్ మరియు గాజులరామారం, అసిస్టెంట్ కమిషనర్ కీసర మరియు నిజాంపేట్, సబ్ రిజిస్టర్ ఆఫీసు అధికారులు అలియాబాద్ ఘటకేసర్, కీసర, కుత్బుల్లాపూర్ మరియు కాప్రా మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 2దీఎఖ పర్యవేక్షణ అధికారులు, ప్రాజెక్టు డైరెక్టర్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వారితో సమావేశమై 2దీఎఖ కాలనీల సమీపంలో గల వాణిజ్య సముదాయాల వాన.ట్ విక్రయ ధర మార్కెట్ రేటును గమనించి ఆ ధరను కనీస ధరగా నిర్ణయించి 3% నుండి 10% కు ముందస్తూ హామీ సొమ్ము (జువీణ) జమ చేసేలా ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా ఆదేశించారు. ఇట్టి 2దీఎఖ వాణిజ్య సముదాయములను విక్రయించగా వచ్చిన డబ్బును అదే కాలనీలోని పనుల కోసం మాత్రమే వినియోగించాలి అని నిబంధనలు ఉన్నాయని తెలియపరిచినారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ కన్వీనర్ గా, అడిషనల్ కలెక్టర్, పిడి హౌసింగ్ సభ్యులుగా ఉండే కమిటీ ద్వారా కనీస ధరను నిర్ణయించాలని సూచించారు.

# వెలుగుమట్ల భూ నిర్వాసితులకు అండగా ఖమ్మం నగరం మార్చి 22న బంద్

## సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పిలుపు

**ఖమ్మం ప్రతినిధి మార్చి 17 (ప్రజాబలం)** గత నెల 24న నిరుపేదలు ఖమ్మం పరిసర ప్రాంతం వెలుగుమట్ల ప్రాంతంలో కూల్చివేయబడిన విషయం తెలిసిందే కూల్చి వేసిన దగ్గరే ఇండ్లను నిర్మాణం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భూ నిర్వాసితులకు అండగా మొదటి నుంచి పోరాడుతుంది. ఆ పోరాట ఫలితంగానే గత వారం రోజుల కిందట 311 మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు అందించడం జరిగింది. ఇంకా పట్టాలు అందించాల్సిన కుటుంబాలు నిరుపేద కుటుంబాలు వందల సంఖ్యలో ఉన్నాయి.ఇల్లు కూల్చివేయబడ్డ ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పట్టాలు పంపిణీ చేసి అందించాలని సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు అవునూరి మధు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 22 వ తారీకు నాడు ఖమ్మం నగరం జరుగుతుందని ఈ బందులో ప్రజలు పార్టీ శ్రేణులు వివిధ వ్యాపార వర్గాల వారు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసి నిరుపేదలకు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడుతూలి ఈనెల 22న తలపెట్టనున్న ఖమ్మం నగర బందు సందర్భంగా నగరంలో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ ముందు రెండు రోజులు నిర్వహిస్తామని, విస్తృతంగా కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తూ మందు జరుగుతుందని ఈ బందులొ భూ నిర్వాసితులతో పాటువివిధ వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి, వై ప్రకాష్ కాసిం గిరి సురేష్ లక్ష్మి గొర్రెపాటి రమేష్ సుదర్శన్,మోహన్ రావు, జానకి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు ఆవునూరి మధు

న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య






# ఆశా వర్కర్ల సమస్యలకు పరిష్కారం: అదనపు కలెక్టర్ హామీ



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 17:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆశావర్కర్ల సమస్యలను తప్పకుండా పరిశీలించి వారికి పరిష్కారం అందిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.

మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో నిరసన తెలుపుతున్న ఆశావర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకొని జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి ప్రత్యేక చొరవతో పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తో మీ సమస్యలను చర్చించి నియమ నిబంధనల అనుగుణంగా పరిష్కరిస్తామని తెలిపారు. మీరు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తను తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తానని అదనపు కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆశావర్కర్లు సంతోషం వ్యక్తం చేసి తమ సమస్యల, డిమాండ్ లను తెలియజేస్తూ దరఖాస్తును అదనపు కలెక్టర్ కు అందజేసారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

## మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల) గోదామును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 17 03 2026**కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

గోదాంలో అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌స్టింగిషర్లను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాం సీల్ తీయడం జరిగిందని తనిఖీ చేసిన అనంతరం తిరిగి సీల్ వేయడం జరిగిందని ఆయన వివరించారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి.

ప్రత్యేక వైద్య నిపుణులచే గ్రామాలలో వైద్య శిబిరాలు.
వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధం చేసుకోవాలి.
గ్రామాలను పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా నర్సరీల పెంపకం.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి.
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 17 03 2026** వైద్య శిబిరంలో వైద్య సేవలపై వచ్చిన ,గర్భిణీ స్త్రీలు ,శిశువులు ,కిశోర బాలికలు , వృద్ధులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని, వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రకాల మొక్కలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మన ఊరు మన నర్సరీ వద్ద మొక్కలను



పరిశీలించి , రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న స్పెషలిస్ట్ వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తీరును అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కొత్తూరు లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, కాసింది పేట గ్రామంలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో వైద్య సేవలపై వచ్చిన ,గర్భిణీ స్త్రీలు ,శిశువులు ,కిశోర బాలికలు , వృద్ధులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, దానితోపాటు పాటించవలసిన ఆరోగ్య సూత్రాలను పోషక ఆహారాల ప్రాముఖ్యతల పై అవగాహన కల్పించాలని స్పెషలిస్ట్ డాక్టర్లను సూచించారు. రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గదులను, పరిసరాలను, హాజరు పట్టిక రిజిస్టర్ ను పరిశీలించి, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అందుబాటులో లేని అత్యవసర మందులను సమకూర్చుకోవాలని ఆదేశించారు. వైద్య సేవల కొరకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోకి వస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాలను ప్రజలు ఎక్కువ సంఖ్యలో



పాల్గొని ప్రభుత్వ ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు.

ఈ శిబిరంలో ఇప్పటివరకు 28 మంది గర్భిణీ స్త్రీలు 20 మంది శిశువులు, 25 మంది కిషోర్ బాలికలు 54 వృద్ధులకు వైద్య సేవలు అందించమని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు తెలిపారు.

జంగాలపల్లి గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన మన ఊరు నర్సరీలోని వివిధ రకాల మొక్కల ఎదుగుదలను జిల్లా కలెక్టర్ పరిశీలించి రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండాలని,ఎండలు పెరుగుతున్న దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా నిత్యం నీరు అందించాలని, నెట్ హౌస్ నిర్వహణ సక్రమంగా ఉండాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రజలకు ఉపయోగపడే పండ్లు, పూలు మరియు నీడను ఇచ్చే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

అనంతరం కొత్తూరు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల చివరి దశ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఫ్లోరింగ్, ప్లాస్టింగ్, విద్యుత్ కలెక్షన్, డోర్స్ ఫిట్టింగ్ తదితర చిన్న పనులను వేగంగా పూర్తి చేసుకొని గృహప్రవేశానికి సిద్ధం కావాలని లబ్ధిదారులకు సూచించారు. అనుకున్న సమయానికి ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని, పూర్తి అయిన ఇండ్లకు వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

అనంతరం లబ్ధిదారులు కలెక్టర్ తో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన అనంతరం సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ. రహీం, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ అనేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజమణి సూపర్వైజర్స్ దేవమ్మ నిర్మల మేరీ, ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్సులు ఆరోగ్య కార్యకర్తలు,
ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రసాయన ప్రమాదాలపై మాక్ డ్రిల్: ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 17**:కర్మాగారాలలో, పరిశ్రమలలో అకస్మాత్తుగా జరిగే కెమికల్ బ్లాస్ట్,లీకేజీ, ఏవైన ప్రదేశాలలో బాంబ్ బ్లాస్ట్ లు వంటి ప్రమాదాలు జరిగినపుడు ఆ ప్రాంతాలలో గాయపడిన వారిని కాపాడి, సహజ పరిస్థితి నెలకొల్పేలా జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) వారి ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు.

కెమికల్ బ్లాస్ట్ అయినప్పుడు విడుదలయ్యే వాయు కాలుష్య సాంద్రతను బట్టి అత్యవసరమైన,



అవసరమైన మేరకు పరిస్థితులకు అనుగుణంగా సహజమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి తీసుకునే చర్యలను గురించి మాక్ డ్రిల్ లో ప్రత్యక్షంగా చూపిస్తూ ఎన్డిఆర్ఎఫ్ గౌతం కుమార్ వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఏవిధంగా అత్యవసర చికిత్స అందించడానికి ఏర్పాట్ల గురించి వివరంగా తెలియజేసారు. ప్రమాదాలు జరిగినప్పుడు చేసే ఫీల్డ్ ఆపరేషన్లలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం (జశీశీతీఎఅఫ్అశీఅ) చాలా ముఖ్యమన్నారు. ప్రమాదాలు జరిగిన చోట సిబ్బంది ఎక్కువ సమయం విధులు నిర్వహించవలసి ఉంటుంది, వారి ఆరోగ్యభద్రత రీత్యా ప్రత్యేక కిట్స్, మాస్కు, డ్రెస్, గ్లౌజులు ధరించి, అవసరమైన మేరకు బాధితులకు అందించి వారిని కాపాడడమే కాకుండా తమను తాము కాపాడుకునే విధానాన్ని ప్రత్యక్షంగా చూపిస్తూ వివంచారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్య ల పై ఎన్డిఆర్ ఎఫ్ బృందం అవగాహన కలిగించారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ యొక్క దశలవారీ వివరాలను, ఉపయోగించిన క్లోరిన్ అనే రసాయనం గురించి సవివరంగా వివరించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక, కర్మాగారాలు మరియు వైద్య విభాగాల సమన్వయంతో మెడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టరేట్‌లో ఈ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించబడం జరిగిందన్నారు.

ఈ మాక్ డ్రిల్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అడిషనల్ డిసిపిలు వెంకట్ రెడ్డి, హనుమంతరావు, డిఆర్ఓ చంద్రావతి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి తీగల వాయి 2 సెంటర్లలో అంగన్వాడి పర్యవేక్షణ మరియు సలహాలు సేవలు కమిటీ ఏర్పాటు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 17 03 2026**ఏటూరు నాగారం తీగల వాయి 2 అంగన్వాడి సెంటర్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా
అంగన్వాడి పర్యవేక్షణ మరియు సలహాలు సేవలు అనే నినాదంతో ఇూామీజ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కమిటీకి చైర్మన్ గా స్థానిక సర్పంచ్, వార్డ్ మెంబర్ పిల్లల తల్లులు కిశోర బాలిక, అంగన్వాడి టీచర్,ఆశా వర్కర్, వివో సభ్యురాలు ఈ కమిటీలో సభ్యులుగా పనిచేస్తారు. ఈ కమిటీని ఉద్దేశించి జణూా ప్రేమలత మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో అందించే ఆరు సేవలు సలహాలు సంప్రదింపులు విద్య వైద్యం ఆరోగ్యం పోషణ ఈ ఆరు సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని ఈ కమిటీ సమావేశంలో తెలియజేశారు
ఈ కమిటి ప్రతి నెల సమావేశం నిర్వహించి కేంద్రంలో జరిగే ప్రతి అంశము చర్చించి నిర్ణయం తీసుకుంటరు ముఖ్యంగా అంగన్వాడి సెంటర్లలో అందించే పౌష్టిక ఆహారం గుడ్లు పాలు భోజనం బాలామృతం వంటి పౌష్టికాహారం వల్ల పిల్లలకు మంచి ఆరోగ్యంతో పాటు తెలివితేటలు శరీర దృఢత్వం గర్భిణులకు శిశువు బరువుతో పెరగడం ఆరోగ్యమైన బిడ్డకు జన్మనివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారి పుట్టినరోజు వేడుకలు కమిటీ సభ్యుల మధ్య జరిపారు
ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీవిద్య వార్డ్ మెంబర్ శాంతకుమారి అంగన్వాడి టీచర్ వసంత భవాని శకుంతల ఆశా వర్కర్ నాగమణి గర్భిణులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బోగ్గారపు రామయ్య కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి మార్చి 17 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ ఇల్లందు రోడ్ లోని ప్రగతి ఫ్రైడ్ కాలనీకి చెందిన బొగ్గారపు రామయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా మంగళవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళు లర్పించారు. రామయ్య అల్లుడు మందటి నరేష్ చౌదరి, కుమార్తె కౌముదిని, కుమారులు రణధీర్, అభినవ్ తో పాటు వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ నామ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ తో పాటు పొట్ల హరినాథ్ బాబు, మాజీ పిఏసీఎస్ చైర్మన్ మన్నే బాలకృష్ణ, గుంటుపల్లి రఘు బాబు, యనమద్ది రాధాకృష్ణ, దేవభక్తని హేమంత్ బీఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# స్పష్టమైన ఓటరు జాబితా తయారీకి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17 :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో



జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాసరావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం త్వరలో ప్రారంభం కాబోతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ పార్టీ తరపున బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా 2002 ఓటర్ జాబితాకు 2025 ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేసి ఎలాంటి పొరపాట్లు లేని ఓటరు జాబితా సిద్ధం చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మరణించిన, షిఫ్ట్ అయిన ఓటర్లను జాబితా నుంచి తొలగించడంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించడం ద్వారా సహకరించాలని తెలిపారు.బూత్ స్థాయి ఏజెంట్లుగా నియమించబడిన వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.డబల్ ఓటు ఎవరికైనా ఉన్నట్లయితే వారు స్వచ్ఛందంగా తమ ఒక ఓటును తొలగించుకోవాలని,లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యం: ఇస్లామిక్ అత్యవసరం

సమకాలీన భారత దేశంలో, సామాజిక నిర్మాణం తరచుగా ధ్రువణ శక్తులచే స్థాపించబడింది. మత సామరస్యంపై చర్చ తరచుగా రాజకీయ వ్యూహం లేదా లౌకిక ఆదర్శవాదానికి తగ్గించబడుతుంది. భారతీయ ముస్లింలకు, సహజీవనం యొక్క ఆవశ్యకత కేవలం ఆధునిక పౌర అవసరం లేదా వ్యూహాత్మక అవసరం కాదు. । ఇది ఇస్లాం యొక్క ప్రాథమిక గ్రంథాలలో పాతుకుపోయిన ఒక వేదాంత బాధ్యత. ఇది ముస్లింలు మరియు ఇతరుల మధ్య సంబంధాన్ని నిర్వచించే ఖురాన్ ఆదేశాలను తిరిగి సందర్శించడం చాలా అవసరం. మతపరమైన శత్రుత్వం తరచుగా గుర్తింపు రక్షణగా ప్యాక్ చేయబడుతుంది.

ఖురాన్ ప్రపంచ దృష్టికోణం మానవ ఐక్యత యొక్క ప్రకటనతో ప్రారంభమవుతుంది, సూరా అల్-హుజురాత్‌లో మానవత్వం ఒక సింగిల్ జంట నుండి సృష్టించబడి, 'ఒకరినొకరు తెలుసుకోవడం' అనే స్పష్టమైన ఉద్దేశ్యంతో తెగలు మరియు దేశాలుగా విభజించబడిందని పేర్కొంది. వైవిధ్యం కోసం ఈ దైవిక రూపకల్పన సంఘర్షణకు పూర్వగామి కాదు, సామరస్యం కోసం ఒక ఆదేశం. శత్రుత్వం సాధారణమైనప్పుడు, ఇది ఖురాన్ నీతి నుండి నిష్క్రమణను సూచిస్తుంది, పరస్పర గుర్తింపు యొక్క ఆదేశాన్ని ఇస్లాం యొక్క సార్వత్రిక నీతికి విరుద్ధంగా ఉండే ఇరుకైన, మినహాయింపు వైఖరితో భర్తీ చేస్తుంది.

పొరుగువారి పవిత్రత ఇస్లామిక్ సంప్రదాయంలో ప్రాథమిక నైతిక స్తంభంగా పనిచేస్తుంది. పొరుగువారు తమ హాని నుండి సురక్షితంగా భావించకపోతే వారు నిజమైన విశ్వాసి కాదని ప్రవచనాత్మక సంప్రదాయాలు హెచ్చరికలతో నిండి ఉన్నాయి.

క్లాసికల్ ఇస్లామిక్ చట్టపరమైన మరియు నైతిక చట్రంలో. పొరుగువారి నిర్వచనం

భాగస్వామ్య విశ్వాసంపై ఆధారపడి ఉండదు ఇది ఒక ప్రాదేశిక మరియు మానవతా బంధం.

భారతీయ సందర్భంలో పొరుగు ప్రాంతాలు చారిత్రాత్మకంగా సమగ్రపరచబడ్డాయి మరియు ఈ

బాధ్యత

సామరస్య శాంతిని కొనసాగించే చర్యను నిరంతర ఆరాధన రూపంగా రూపొందిస్తుంది. కాబట్టి, మత ఘర్షణను సాధారణీకరించడానికి అనుమతించడం అంటే, ప్రవక్త ముహమ్మద్ చాలా నొక్కిచెప్పిన మతపరమైన విధిని విస్మరించడం, అతని సహచరులు ఒకరి వారసత్వంలో పొరుగువారికి వాటా ఇవ్వవచ్చని భావించినట్లు నివేదించబడింది ఇది సామరస్యాన్ని మతపరమైన విధిగా రూపొందిస్తుంది. కాబట్టి భారతీయ ముస్లింలు ఈ వాస్తవికతను స్వీకరించి, అన్ని పౌరుల గౌరవానికి విశ్వాసం ఆధారిత నిబద్ధతతో శత్రుత్వ కథనాన్ని ఎదుర్కోవాలి. ఇది పవిత్ర బాధ్యతగా ఇతర విశ్వాసాల విశ్వాసులతో సామరస్యంగా జీవించాలనే ఖురాన్ సూత్రాన్ని ప్రతిబింబిస్తుంది.

ళి4:59 జూఎ, 13/3/2026ి +. =ఖఎవంష్ట్ర ఖబఝుతీ ౢాఎజ: సామూహిక జీవనానికి ఈ నిబద్ధత భారత ఉపఖండంలో ఇస్లాం యొక్క ప్రత్యేకమైన చారిత్రక పథంతో లోతుగా ముడిపడి ఉంది. భారతీయ ఇస్లాం లోతైన ఆధ్యాత్మికత మరియు సమకాలీకరణ భావనతో వర్గీకరించబడింది - ఇది ప్రస్తుతం ఇతర మరియు విభజన భావజాలాల యొక్క కఠినమైన కథనాల ప్రవాహం నుండి ముప్పులో ఉన్న వాస్తవికత. ఈ బాహ్య కథనాలు తరచుగా భారతీయ ముస్లింలను స్వచ్ఛమైన మధ్యప్రాచ్య నమూనా యొక్క అనుకరణదారులుగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తాయి, ఉపఖండంలోని గొప్ప, స్వదేశీ సంప్రదాయాలను వికృతమైనవి లేదా పలుచబడినవిగా తోసిపుచ్చుతాయి. అయితే, భారతీయ ప్రజలతో ఇస్లాం యొక్క పరస్పర చర్యలను చారిత్రకంగా చదివితే వేరే కథ తెలుస్తుంది. ఈ భూమిలో ఇస్లాం వ్యాప్తి సూఫీ ఆదేశాల ఆధ్యాత్మిక అయస్కాంతత్వం ఫలితంగా ఉంది. వారు స్థానిక ప్రకృతి దృశ్యం, భాష మరియు ఆధ్యాత్మిక సున్నితత్వాలతో నిమగ్నమై, నిజమైన ముస్లిం మరియు లోతైన భారతీయ స్థానిక ఇస్లార్న్‌ను సృష్టించారు.

సుల్-ఎ-కుల్ లేదా సార్వత్రిక శాంతి యొక్క సూఫ్ భావన ఈ నిశ్చితార్థానికి పాలక సూత్రంగా మారింది. ఇది సృష్టి అంతటా దైవిక కాంతి ఉనికిని గుర్తించిన మరియు సత్యానికి వివిధ మార్గాల మధ్య ఉమ్మడి స్థలాన్ని కనుగొనడానికి ప్రయత్నించిన తత్వశాస్త్రం. ఇది ఇస్లామిక్ దెయ్యాల రాజీ కాదు, దేవుడు ప్రతి ప్రజలకు ఒక మార్గదర్శిని పంపాడని చెప్పే వూరానిక్ పద్యం యొక్క సంక్షిప్త అనువర్తనం. భారతదేశం యొక్క ఆధ్యాత్మిక చరిత్రను గుర్తించడం ద్వారా, సూఫీలు ??ఉపఖండం యొక్క సామాజిక జీవితంలో ఇస్లాంను అల్లుకోగలిగారు. ఇది గంగా-జముని తెహజీబ్ అనే ఉమ్మడి సాంస్కృతిక వారసత్వానికి దారితీసింది, ఇది వాస్తుశిల్పం, సంగీతం, కవిత్వం మరియు రోజువారీ ఆచారాలలో తనను తాను చూపించుకుంది. ఈ సమకాలీకరణను సనాతన ధర్మం లేకపోవడం అని తోసిపుచ్చడం అంటే ఇస్లాం విభిన్న సమాజంలో వృద్ధి చెందడానికి అనుమతించింది అనే చారిత్రక వాస్తవికతను విస్మరించడమే. ఒంటరితనం మరియు సాంస్కృతిక స్వచ్ఛతను బోధించే విదేశీ భావజాలాలు, నిజానికి, గ్రహాంతర శక్తులు, ఒక సహస్రాబ్ది కాలంగా దానిని పోషించిన నేల నుండి ఒక సమాజాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నాయి,

ఈ స్థానిక ఆధ్యాత్మిక వారసత్వాన్ని దాని అందం మరియు కరుణ యొక్క విశ్వాసాన్ని తొలగించే సాహిత్య వివరణల నుండి తిరిగి పొందడం నేటి సవాలు, భారతదేశ భాగస్వామ్య సంస్కృతి - ఇక్కడ ఒక ముస్లిం కళాకారుడు జీవితాంతం ఆలయ తెరపై మూలాంశాలను పరిపూర్ణం చేయవచ్చు లేదా ఒక హిందూ భక్తుడు సూఫీ సాధువు మందిరంలో ఓదార్పును పొందవచ్చు - ఇది శతాబ్దాలుగా మనుగడలో ఉన్న ఒక పని చేసే సమకాలీనతకు నిదర్శనం. ఇది న్యాయం, కరుణ మరియు అందం యొక్క సార్వత్రిక విలువలను స్థానిక వ్యక్తీకరణగా అనువదించడానికి ఒక మత సంప్రదాయం యొక్క సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఈ చరిత్రను స్వీకరించడం ద్వారా, భారతీయ ముస్లింలు సమకాలీన రాజకీయాలు తరచుగా వారిపై విధించే రక్షణాత్మక భంగిమను దాటి ముందుకు సాగవచ్చు మరియు బదులుగా సహజీవనం యొక్క నైతికతను పునరుజ్జీవింపజేసే మార్గాన్ని అనుసరించవచ్చు

ఖురాన్ విశ్వాసులను "మంచి దానితో చెడును తిప్పికొట్టాలని" కోరుతుంది.

శత్రుత్వానికి ప్రతిస్పందన దయ అని సూచిస్తుంది. డిజిటల్ ప్రతిధ్వని చాంబర్లు అసమ్మతిని పెంచే యుగంలో, భారతీయ ముస్లింలకు సూఫీ ఆధ్యాత్మికత మరియు ఖురాన్ నీతిని ఉపయోగించి విభజనలను తగ్గించుకునే ప్రత్యేక అవకాశం ఉంది.

లక్ష్యం కేవలం నిష్క్రియాత్మక సహనం కాదు, ఇది ఇతరుల ఉనికిని అసహ్యంగా అంగీకరించడాన్ని సూచిస్తుంది, కానీ ఉమ్మడి మానవత్వం మరియు ఉమ్మడి విధిని గుర్తించడంలో పాతుకుపోయిన చురుకైన నిశ్చితార్థం.

వారి విశ్వాసం యొక్క సార్వత్రిక సూత్రాలలో మరియు వారి మాతృభూమి యొక్క నిర్దిష్ట సాంస్కృతిక గొప్పతనం రెండింటిలోనూ వారి గుర్తింపును పాతుకుపోవడం ద్వారా, భారతీయ ముస్లింలు భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చాలా అవసరమైన బహువచన నమూనాను అందించగలరు.

## ప్రకృతి వ్యవసాయ సాగుతో మరింత ఆరోగ్యం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17 :** ప్రకృతి వ్యవసాయ సాగుతో ప్రజల జీవన ప్రమాణాన్ని మరింత పెంపొందించవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాలలో జాతీయ మిషన్ ఫర్ ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అందించి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సాగులో సహజ సిద్ధమైన సేంద్రియ ఎరువులు, సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు సాధించవచ్చని, తద్వారా ప్రజలకు మరింత ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని తెలిపారు.రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించి అధిక దిగుబడి సాధించేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు.10 సంవత్సరాల పాటు ప్రకృతి వ్యవసాయ సాగు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, ప్రకృతి వ్యవసాయ



రైతు కొట్టే రవీందర్, అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 15 రైతువేదికలలో 1 వేయి 875 మందితో వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ పథకం పురోగతి దిశగా జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆత్మ చైర్మన్ సింగతి మురళీ,కార్పొరేటర్లు రాజన్న,బియ్యాల త్రివేణి,కమల,లగిశెట్టి రాజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ప్రమాణాస్వీకారం చేసిన శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణను గాంధీభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎఐసీసీ ఓబీసీ కో-ఆర్డినేటర్ ఎం.నిర్మల్‌కూమార్ యాదవ్

## ఎమ్మెల్యే సామేలు దిష్టిబొమ్మ దగ్ధం

సూర్యాపేట తిరుమలగిరిలో ఎమ్మెల్యే సామేలు దిష్టిబొమ్మను బీజేపీ పార్టీ శ్రేణులు దగ్ధం చేసారు. బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో జరిగింది. ఎమ్మెల్యే మందుల సామేలు రాజీనామా చేయాలి... లేదా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పదవి నుండి సామేలును బర్తరఫ్ చేయాలి. బ్రాహ్మణులు, హిందువుల పట్ల ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నినాదాలు చేసారు.

చౌరస్తాలో ధర్నాకు దిగడంతో నలువైపులా కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ కడియం రామచంద్రయ్యను అరెస్ట్ చేసారు.






Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com